
మే 2012
సంపుటి 6
సంచిక 1



ఎడిటర్ & పబ్లిషర్
**సందిరెడ్డి కొండలరావు**
కాకానిపాలెం, అద్దంకి.

Edited & Published and owned by
**S. Kondala Rao**
**Akhil Publications**
Kakanipalem, ADDANKI
Ph : 08593-223862
Cell : 98485 59566
e-mail : gundlakamma@yahoo.com
gundlakammas@gmail.com

and Printed at
**Saswitha Graphics**
Addanki


Layout & Design
**Real image**
Ongole
Mobile : 99485 17418

# గుండ్లకమ్మ

సామాజిక రాజకీయ మాస పత్రిక

## విషయసూచిక

| | | |
|---|---|---|
| 1. | జన్మదిన శుభకామన | 2 |
| 2. | భావితరాల సరిక్రొత్త దిక్చూచి డా॥ పురంధ్రీశ్వరి | 3 |
| 3. | తీరగ్రామాల్లో వసతుల కల్పనకు కృషి | 10 |
| 4. | తెలుగు మహిళా లోకంలో మణిపూస పురంధ్రీశ్వరి | 11 |
| 5. | కొత్త రాష్ట్రపతి ఎవరు | 16 |
| 6. | ఉగ్రనిరోధంతోనే బంధం పటిష్ఠం | 18 |
| 7. | ప్రపంచ తత్వవేత్తలు | 20 |
| 8. | సమస్యల పరిష్కారానికే వార్డుల పర్యటన | 21 |
| 9. | ఇంతకి వై.యస్. ఎవరి ఆస్తి | 22 |
| 10. | సహజనటి కన్నాంబ | 26 |
| 11. | సినిమా కబుర్లు | 28 |
| 12. | టెర్రరిజం పై ఉక్కుపాదం | 30 |
| 13. | భారత ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నానికి కుట్ర | 32 |
| 14. | మెతుకు సీమలో బతుకు మారింది | 34 |
| 15. | తమిళవేదం – తిరుక్కురళ్ | 38 |
| 16. | గృహవాస్తు | 40 |



గుండ్లకమ్మ,పాఠకులకు,
ప్రకటన కర్తలకు,
మేడే శుభాకాంక్షలు....
ఎడిటర్ & పబ్లిషర్

www.gundlakamma.com

Owner, Published and edited by S. Kondala Rao published from Kakanipalem, Addanki - 523 201
and Printed at Saswitha Graphics, Opp. Rama Takies Street, Addanki. Editor S. Kondala Rao

# జన్మదిన శుభకామన

కవిత



ప్రజాసేవలో పారమార్థికత
పరిపాలనలో పారదర్శకత
నీతి తప్పిన నేటి రాజనీతిలో
నిజాయితీకి నిజమైన నిలువుటద్దం
సాధికారత సాధించిన
మహిళా మేధస్సుకు మరో రూపం
తెలుగు వెలుగుకు ప్రతిబింబం
తెలుగు పలుకుకు ధ్వజస్తంభం
తెలుగుపడుచు ప్రతిభకు ప్రతిపదార్థం
తెలుగు భాష ధిషణకు తాత్పర్యం
తెలుగు జాతి ఠీవికి అసలు సిసలు సంకేతం
తెలుగు ఖ్యాతి ఘనతకు నిండైన నిర్వచనం
ఆంధ్రుల ఆరాధ్యదైవం
నందమూరి తారక రామారావు గారి తనుబింబం
సాత్త్విక రాజకీయ ప్రతిరూపం
దగ్గుబాటి వేంకటేశ్వరరావు గారి అనుబింబం
శ్రీమతి దగ్గుబాటి పురంధీశ్వరి
భారత ప్రభుత్వ మానవ వనరుల
అభివృద్ధి శాఖ సహాయామాత్యులు గారికి
ఆదరాభిమానాలతో...
54వ జన్మదిన శుభాకాంక్షలు



దేదీప్య

# భావితరాల సరికొత్త దిక్సూచి, ఆశల ఆమని

## ఆదర్శనారి డా॥ పురంధ్రేశ్వరి



**కంచర్ల విజయభాస్కర్**, కావలి
సెల్ : 92464 92921



*ప్రఖ్యాత చలనచిత్ర నటుడి కుమార్తెగా పుట్టి, ఎంతో విద్యాగంధం కలిగి కారు ఉరకే గాని కాలినడక బొత్తిగా తెలియనిదై వుండి, నగరాల నయగారాల నాగరికతా మాయలో పడకుండా... తనకట్టూ బొట్టూ పాపిట వస్త్రధారణలో అచ్చ తెలుగు ఆహార్యం తొణికిసలాడేలా... బ్యూటీపార్లల్ సోయగాల వాసన కించిత్ కూడా లేకుండా, కళకళలాడే నగుమోముతో నిత్యం దరహాసచంద్రికలు చిందిస్తూ ఆమనిలా ఆనందం కలిగిస్తూ... సంప్రదాయక శైలిలో నేటికారాన్ని అబ్బురపరచిఏలా చేసే ఆ విశిష్ట ఆదర్శనారి మరెవరో కాదు... వసంతృతువులో ఏప్రియల్ నెల 22వ తేదీన జన్మదినం జరుపుకోబోతున్న శ్రీమతి దగ్గుబాటి పురంధ్రేశ్వరి. కేంద్ర ప్రభుత్వ 80 మంది సచివ్రతలలో పంచరత్నాలలో ఒకరిగా ప్రఖ్యాత మ్యాగజైన్ చేత జేజే అందుకున్న ఆమెను గూర్చి ఈ సందర్భంగా రూపొందించబడిన వ్యాసాన్ని పాఠక ప్రపంచానికి అందిస్తున్నాం.*



‘చిరునవ్వు నవ్వడం చేతగాని వాడు అంగడి తెరవకూడదు’ – అంటుంది ఓ చైనా సామెత. ఈ సామెత భారత రాజకీయాలకు కూడా బాగా సరిపోతుంది. 8 సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో నవ్వుకు పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఏర్పడింది. నవ్వలేనివాడు నాయకుడు కాలేడని పెద్ద చర్చ కూడా జరిగి చివరకు 2004 సార్వత్రిక ఎన్నికలలో నవ్వులు రువ్వే నాయకుడు సారధ్యం వహించే పార్టీకి అద్భుత రాజకీయ విజయం లభించింది. అయితే ఇప్పుడా నాయకులు లేడు. అయినా కాంగ్రెస్ పార్టీ పుణ్యమా అని పురంధ్రేశ్వరి రూపంలో ఆ నవ్వు లభించింది.

ప్రావీణ్యానికి – పాండిత్యానికి కావలసిన పరిశ్రమా – పట్టుదలా ఆమెలో చిన్నప్పటి నుంచే పుష్కలంగా ఉన్నాయి. ఇందుకు ఆమె అభిరుచుతే నిదర్శనం. కవిత్వం వ్రాయడం, కూచిపూడి – భరతనాట్యం సాధన చెయ్యడం, ఆంగ్ల సాహిత్యం లో పట్టా పుచ్చుకోవడం, రత్న శాస్త్రంలో తర్ఫీదు పొందడం, క్రీడల్లో పాల్గొనడం, పుస్తకాలు విరివిగా చదవుతుండడం ఇవన్నీ ఆమెలోని అంతర్గత శక్తులు కాగా అలా అభిరుచి ఉన్నదే అధ్యయనం చేయడం – నేర్చుకున్నది శాశ్వతంగా జ్ఞాపకం పెట్టుకొనడం, తలలో దాచుకున్నది తడుముకోకుండా ఉదహరించడం ఆమెకబ్బిన సహజగుణాలు.

అయితే రాజకీయల్లోకి రావాలని ఆమె ఎన్నడూ భావించలేదు. భర్త రాజకీయ నాయకుడైనా, కన్నతండ్రి తెలుగుదేశం – నేషనల్ ఫ్రంట్ పక్షాలకు అధ్యక్షుడైనా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్నా, ఆమె వారి నేమడగ లేదు. తను చదివిన రత్నశాస్త్రానికి గుర్తింపు తేవాలని, శిక్షణా సంస్థను ఏర్పరచుకొని, పాఠాలను బోధిస్తూ, రత్నాల నాణ్యతా విలువలను నిర్ధారిస్తూ, అప్పటికే లోకం దృష్టిలో పడిన పురంధ్రేశ్వరి, గృహిణిగా జీవితాన్ని కొనసాగిస్తున్న ఆ రోజులలో మాత్రం – అంటే 1980వ దశకం ఉత్తరార్ధంలో అప్పుడప్పుడు తన భర్తతో పాటు అనేక సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలకు, ఎత్తిపోతల పథకాల శంఖుస్థాపన – ప్రారంభాలకు మాత్రం హాజరయ్యేది. విద్యాసంస్థల్లో విద్యార్ధులకు ప్రైజ్ పంపిణీ, డిబేట్ లాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం తరచూ జరుగుతుండేది.

ఇక్కడ ఒక్క విషయం ప్రస్తావించకుండా పురంధ్రేశ్వరిని గూర్చి ఊహించలేం. భుజంగరావు గారనే అభ్యుదయవాది ఉండేవాడు. ఆ రోజుల్లో ఆయన ఎం.ఏ., బి.యల్ చదివిన ఉన్నత విద్యావంతుడు. హేతువాద, హ్యూమనిస్టు ఉద్యమాలతో సంబంధమున్న నిరాడంబర ఖాదీ వస్త్రధారి. చాలాకాలం ‘తెలుగుదేశం’ పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి (ఎన్.టి.ఆర్.



హయాంలో) గా, జీవిత చరమదశలో 'విమానాశ్రయం' ట్రస్టు బోర్డు ఛైర్మన్‌గా కూడా ఈయన వ్యవహరించారు. తండ్రి ఎన్టీఆర్, మామ చెంచురామయ్యలకు సన్నిహితుడు. తన భర్త రాజకీయ ఎదుగుదల కాంక్షించే వ్యక్తి కూడా. తరచూ తన భర్త తోటి వారింటికి రావడం, పురంధ్రేశ్వరి సంభాషించడం, ఆమె వడ్డించిన ఆహారం తిని రావడం ఆనయకెంతో ఇష్టమైన విషయం. బంజారాహిల్స్, రోడ్డు నెం.13కు, ఎన్టీఆర్ తన నివాసాన్ని మార్చిన తర్వాత, అక్కడకు కూత వేటు దూరంలో ఉన్న పురంధ్రేశ్వరి దంపతుల ఇంటికి వస్తుండటం ఆయనకెంతో తేలికైంది.

అప్పటిదాకా తమ ఇంటికి, బంధుమిత్రులకే పరిమితమైన 'చిన్నమ్మ' అనే సంబోధన కాస్తా, బాహ్య ప్రపంచానికి, ముఖ్యంగా రాజకీయ వర్గాలలో తెలియడానికి భుజంగరావే కారణం. ఆకర్షణీయంగా వుండే వ్యవహారశైలి – ప్రకృతి కాంతలో దాగి వుండే వినయం, చిరునగవు, భాషణం, నేర్పరితనం, చురుకుతనం, ఓర్పు, తెలివితేటలు గమనించిన భుజంగరావు క్రమేణా ఆమెను 'పాపులర్' చెయ్యాలనే తలంపుతో వుండేవాడు. 'తండ్రి' దగ్గర భర్త అనుచరులు దగ్గర ఆమెలోని అంతర్గత శక్తులను గూర్చి ప్రశంసాపూర్వకంగా మాట్లాడుతూ వుండేవాడు.

ఎక్కువ వినటానికి అలవాటుపడిన భుజంగరావు – తక్కువ మాట్డాడుతూ వుండేవాడు. అలాంటిది 'చిన్నమ్మ' దగ్గరకొచ్చేసరికి ఆయన ముఖంలో రంగులు మారేవి. ఆనందం వ్యక్తమయ్యేది. భావోద్వేగం చోటు చేసుకొనేది. గలగలా మాట్లాడేవాడు. ఆమెను గూర్చి ఆలోచించడానికి, ఆమెను జ్ఞప్తిలో వుంచుకోవడానికి భుజంగరావు ఒక ఉత్ప్రేరకంగా పనిచేశాడు. రాజకీయాల్లోకి వస్తే రాణిస్తుందనే అభిప్రాయం ఆయనలో బలంగా నాటుకుపోయి ఉండేది. ఆ విషయం తనకిష్టులైన వారితో జరిపే సంభాషణలలో వ్యక్తం చేస్తుండేవాడు. ఇదంతా భుజంగరావు గారి 'ఉటోపియా' ఆనాడు. దేనికైనా మూలాలు ఉంటాయని చెప్పడానికే ఆయన్ను ఇక్కడ ప్రస్తావించడం జరిగింది.

ఆనాడు ఆయన చల్లిన ఆ భావ బీజాలు – పుట్టినింటి, మెట్టినింటి వాతావరణ పరిస్థితులు, పుట్టుకతో వచ్చే సహజ ప్రతిభా వ్యుత్పత్తులు, కాలం తెచ్చిన మార్పులు నిగూఢమై వెరశి ఛోదక శక్తులుగా పురంధ్రేశ్వరిలో అంతర్వాహినిగా వుండవచ్చు. ఈ నేపథ్యంలో ఎనిమిదేళ్ళ క్రితం వరకు దగ్గుబాటి కుటుంబగృహలక్ష్మిగా వున్న పురంధ్రేశ్వరి రాజకీయ యవనికపై తారాజువ్వలా ఒక్కసారిగా ప్రత్యక్షమైనది భర్త సూచనమేరకు.

'అన్న' స్మృతులకు చేరువలో ఒకవైపు. భంగపడ్డ దగ్గుబాటికి ఆలిగా మరోవైపు కాంగ్రెస్ పక్షం నుండి అభ్యర్థినిగా శతాధిక చిత్ర నిర్మాత రామానాయుడు గారితో లోక్‌సభకు, బాపట్ల నియోజకవర్గం నుండి తొలిసారి తలపడవలసి వచ్చింది. ఇంకేముంది – ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అన్ని చోట్లా క్రాస్ ఓటింగ్, 7 శాసనసభా స్థానాలకుగాను, 5 చోట్ల కాంగ్రెస్





గెలిచి – 2 చోట్ల ఓడితే, అన్ని చోట్లా చిన్నమ్మకు మాత్రం ఆధిక్యతత కనబరిచారు. ఆంధ్రావని ఎంతో ఉత్కంఠతో ఎదురుచూసిన ఎన్నికల ఫలితమిది. ఆమె వాగ్ధోరణికి వాదానికి జనులు ముగ్ధులైనారు. వెన్నునిమిరే కన్నతల్లి లాగ భావించారు. ఒకసారి చూస్తే మరపురాని మనిషిగా పులకించారు. దీవి అంతా తండ్రి తారక రాముడిదే అన్నారు. వదనం వాచికం కూడా ఆయనదేనన్నారు. భాష ఆయనదే, భావం ఆయనదే ననుకున్నారు. మొత్తంగా తండ్రి పోలికలను తీసిపెట్టిన తనయ అన్నారు. ఆడపిల్లకు తండ్రి పోలికవస్తే మంచిదిగదా అనే సూక్తిని గుర్చి చేసుకున్నారు.

2004 మే నెలలో పార్లమెంటుకు ఎన్నికైన ఆమె ప్రజాసమస్యలు – అభివృద్ధి పథకాలపై దృష్టి సారించారు. జాతిని పట్టి పీడిస్తున్న అనేక అంశాలపై గళం విప్పారు. మొదటిసారి ఎన్నికైన వారికి చట్ట సభలలో ఎక్కడైనా ప్రసంగించే అవకాశం రావడం అరుదు. కాని తనకు తొలి ప్రసంగం అవకాశం రానే వచ్చింది. ఎన్.టి.ఆర్. కుమార్తెగా, పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా పనిచేసిన దగ్గుబాటి భార్యగా, అందరి దృష్టి ఆమె మీదే. తన గురుతార బాధ్యతలు గుర్తొచ్చిన చిన్నమ్మ ఒక్కసారిగా ప్రసంగించడం మొదలు పెట్టారు. సభ అంతా నిశ్శబ్దం. మంత్రముగ్ధుల్ని చేసే ఉపన్యాసం, తొలిమ్యాచ్ – తొలి ఇన్నింగ్స్‌లోనే, సెంచరీ చేసిన వారికి లభించే ప్రశంసలు, ఆదరణ ఈమెకు కూడా లభించాయి. ఇక అవకాశాలు పరంపరగా వెతుకుంటూ వచ్చాయి. పార్లమెంట్ సభ్యురాలిగా అనేక కమిటీలలో నియమింపబడ్డారు. పార్లమెంటరీ బృందంతో దేశ విదేశాలు చుట్టి వచ్చారు. ఎల్లలు లేని ప్రతిభా పరిమళంగా గుర్తించారు. సోనియాగాంధీ, మన్మోహన్ లాంటి పార్టీ



పెద్దల, పవార్, సిబాల్, అర్జునసింగ్ లాంటి రాజకీయ దిగ్గజాల మెప్పుబడసారు. సోమనాథ్ చటర్జీ లాంటి సి.పి.యం. వామపక్షయోధుడు అమితంగా శ్లాఘించాడు. ఆనాడు కమ్యూనిస్టు సి.పి.ఐ. యోధుడు, ప్రమిటివ్ కమ్యూనిజమ్ ఇన్ ఇండియా అన్న ప్రఖ్యాత గ్రంథ రచయిత ఎస్.ఏ.డాంగ్ చేత శ్రీమతి ఇందిరాగాంధీ మాత్రమే అనేక సందర్భాలలో ప్రశంసించపబడ్డారు. వ్యవసాయ శాస్త్రవేత్త డా॥ స్వామినాథన్ అభినందనలు అందుకున్నారు. వ్యవసాయరంగంపై సమగ్రంగా మాట్లాడే ఆచార్య ఎన్.జి.రంగా, చరణ్‌సింగ్ లను జ్ఞప్తికి తెచ్చారు. మహిళా సమస్యలపై దుర్గాబాయి దేశ్‌ముఖ్‌ను తలపించిందన్నారు. ఇలా సంవత్సరం తిరక్కముందే 2004-05 సం॥కి బెస్ట్ పార్లమెంటేరియన్‌గా సుప్రసిద్ధ మ్యాగజైన్ చేత అవార్డు అందుకున్నారు.



20 మాసాలు నిండి నిండకముందే, జనవరి 29, 2006 లో మంత్రిపదవి కూడా ఆమెను వెదుక్కుంటూ వచ్చింది.

ఇప్పుడు మరో కొత్త బాధ్యత – కొత్త హోదా లభించింది. పుట్టినిల్లు మెట్టినిల్లు ఇచ్చిన కీర్తి ప్రతిష్టలు – గౌరవంతో బాటు, తన స్వీయ ప్రతిభ ఆభరణంగా దూసుకెళ్ళడం చూసి అందరూ ముచ్చటపడ్డారు. తమలో తాము ఎంతగానో మురిసిపోయారు. రాపిడితో రత్నం ప్రకాశించినట్లుగా పొంగిపోయారు. ప్రోత్సహిస్తున్న సోనియాగాంధి, మన్మోహన్‌లకు మనసులోనే కృతజ్ఞతాంజలి ప్రకటించుకున్నారు. ఇక ఆహోదాలో అనేక అంతర్జాతీయ వేదికలపై ప్రసంగించే అవకాశం తెచ్చుకున్నారు. భర్త ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించే అవకాశం తెచ్చుకుంటే – భార్య వైట్‌హౌస్‌లో గళం విప్పే అవకాశం తెచ్చుకుంది.

రాష్ట్రపతి ప్రతిభాపాటిల్‌తో కలిసి బ్రిటీషురాణి తోడురాగా గుర్రపుబగ్గీలో రాజభవనాలందుకొని బకింగ్‌హోమ్ పేలస్‌లో విడిది చేసింది. రాణిగారినే మెప్పించింది. బిల్ క్లింటన్, బిల్ గేట్స్, లారా బుష్ లాంటి అంతర్జాతీయ దిగ్గజాలచే గుర్తింపుకు నోచుకుంది. ప్రపంచవేదికలపై 30 కిపైగా సదస్సులలో పాల్గొంది. జి.8 లాంటి 'మాస్కో'లో జరిగిన సదస్సులో ముసాయిదా డ్రాఫ్ట్‌లో జరిగిన పొరబాటును వేలెత్తి చూపించి, ఫైనల్ డ్రాఫ్ట్‌లో తను చేసిన సవరణ అంగీకరించేలా చేసింది. ఇందుకు పలు దేశాలు ఆమెకు మద్దతుగా నిలిచాయి. చివరకు సాక్షాత్తు సోనియా, మన్మోహన్‌సింగ్‌లు స్వయంగా పాల్గొనాల్సిన ప్రపంచస్థాయి సదస్సులకు కూడా, వారి 'మేలిమి ప్రతినిధి' గా పురంధ్రేశ్వరిని వారు హాజరుపరిచేలా చేసిన సందర్భాలు కూడా ఎన్నో ఉన్నాయి. అలాగే మన దేశంలో కూడా జరిగిన అనేక ప్రపంచస్థాయి సమావేశాల్లో ఆమె తన వాణిని వినిపించేలా చేసింది.



నిన్న గాక మొన్న రాజకీయాల్లోకి వచ్చిన ఒక ఆడకూతురు. సహాయ మంత్రి హోదాలో తనకు అప్పగించిన శాఖాపరమైన బాధ్యతలతో బాటు, ఇతర శాఖల సమావేశాలకు కూడా ఆమెనే పంపించాలన్న తలంపుకు కాంగ్రెస్ ఢిల్లీ అధిష్టానం వచ్చిందంటే – సోనియా, మన్మోహన్ లాంటి వాళ్ళు ఆమెను తమ 'భావ' ప్రతినిధిగా



పరిగణలోకి తీసుకోవడమే ఇక్కడ మిక్కిలి గణించదగ్గ విషయం. ఇంక, జాతీయ స్థాయిలో జరిగిన సమావేశాలు సరే సరి. వాటిని అవలీలగా అధిగమించగలదనే ఉద్దేశ్యంతో ఆమె శాఖకు ఆనాడు కేబినెట్ మంత్రిగా ఉన్న అర్జునసింగ్ అయితేనేమి – ఆ తర్వాత మార్పుల్లో ఆ శాఖనధిష్టించిన మరో కేంద్ర కేబినేట్ మంత్రి కపిల్ సిబాల్ అయితేనేమి ఆమెను శాఖాపరంగా విపరీతంగా ప్రోత్సహించారు.

ఈ విధంగా జాతీయ, అంతర్జాతీయ సదస్సులు – సమావేశాల్లో ఆమె నెగ్గుకొస్తున్న వైనం చూస్తే... మొరార్జీదేశాయ్ కేబినేట్‌లో విదేశాంగ మంత్రిగా బహుపేరు – ప్రఖ్యాతలు తెచ్చుకున్న వాజ్‌పేయి గుర్తుకు రాకమానరు. ఇప్పటికే ఈమె పాల్గొంటున్న సదస్సులు – పర్యటనలను బట్టి విదేశాంగశాఖామంకరతి అని కొందరు – లేక కేబినెట్ మంత్రా అని మరికొందరు లేక ఆమె నిర్వహించే శాఖలేమిటో బొత్తిగా అంతుపట్టక ఇంకొందరు ఇలా తర్జనభర్జన పడుతూ ఈమె ప్రతిభకు – ప్రతిష్టలకు లెక్కలు గడ్తున్నారు. పువ్వులోని పరిమళం – మనిషిలోని ప్రతిభ ఎంతదాకా దాగవు అంటాడు. నెహ్రూగారు అని, ఆయన చెప్పిన సూక్తిని వారు మననం చేసుకొంటుంటారు ఈ సందర్భంలో. ఒక సహాయమంత్రిగా, ఆమెకు లభించిన గౌరవం భారతదేశ చరిత్రలో ఎవరికీ లభించలేదంటే ఆశ్చర్యం కలుగకమానదు. అందుకే 6 1/2 ఏడాదుల స్వల్ప రాజకీయ జీవితానికే ఆమెకు భారతదేశ రాజకీయ చరిత్రలో ఎవరికి లభించని విధంగా రెండు ప్రతిష్టాత్మక మహిళా విశ్వవిద్యాలయాల నుండి గౌరవ డాక్టరేట్‌లు ప్రకటించబడ్డాయి. పలు వేదికలపై ఆమె చేసిన ఉపన్యాసాలలో కొన్నింటిని ఏర్చి 'ఇన్‌క్వెస్ట్ ఆఫ్ ఉటోపియా' పేరుతో సంకలన గ్రంథం కూడా ప్రచురించుట జరిగింది. తమిళ, తెలుగు, హింది, ఆంగ్ల భూషల్లో అనర్గళముగా, అశువుగా, తన కవితాత్మతో కసూర్తి వాసనలు విరజిమ్మే ఉపన్యాసపాఠవం కలిగిన బహుభాషా కోవిదురాలు ఆమె. తన శాఖపైనే నిఘా పెట్టి – 'జాతీయ సాంకేతిక విద్యా మండలి (ఎ.వి.సి.టి.ఇ) లో పేరుకుపోయిన అవినీతిని పారద్రోలుటకు సి.బి.ఐ. లాంటి అత్యున్నత దర్యాప్తు సంస్థ చేత – విచారణ చేయించి అధికారుల భరతం పట్టిన ధీరవనిత ఈమె. ప్రస్తుత 15వ లోక్‌సభలో 544 మంది మొత్తం సభ్యులు ఉంటే, అందులో మహిళా సభ్యులు 59 (10.7%) మంది ఉన్నారు. వారందరిలో ధృవతారగా వెలుగొందుతుంది. పురంధ్రేశ్వరి గారేనంటే అతిశయోక్తి కాజాలదు.

ఇలా వేగవంతంగా వఅపారమైన ప్రజ్ఞతో, సమయస్ఫూర్తి, నిరంతర కృషితో దూసుకెళ్తున్న ఆమె 'ఇమేజ్'ను భగ్నం చెయ్యడానికి పెద్ద రాజకీయ కుట్ర కూడా జరిగిందన్నది జగమెరిగిన సత్యమే. మూడేళ్ళకు ముందు అందుకు పునాది పడింది. ఇప్పటిదాకా తాను ప్రాతినిద్యం వహించిన బాపట్ల లోక్‌సభ కాస్త, పునర్వవస్థీకరణలో షెడ్యూలు కూలాలకు కేటాయించడం, కుట్రదారులకు ఒక అవకాశంగా మారింది. అసలు ఆమెకు టికెట్



దొరక్కుండా చెయ్యాలనుకున్నారు. లేకుంటే కోరుకున్న నియోజకవర్గం గాకుండా వారి సర్వేలో బలహీనంగా వున్న మరో నియోజకవర్గాన్ని అంటగట్టాలనుకొన్నారు. ఆ ప్రయత్నంలో వారికి లభించిన తాత్కాలిక విజయానికి చంకలు గుద్దుకున్నారు. అసలే అక్కడ బలహీనంగా వున్న పార్టీలో కల్లోలం పుట్టించారు. స్వవర్గీయుల చేత ఓడించడానికి అంతర్గత కుట్రజరిపారు. అయితే, అసలు ఫలితం దాకా వచ్చేటప్పటికి వారు నివ్వెరపోయారు. ఇంకేముంది, విశాఖ లోక్‌సభ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాల్లో 4 స్థానాలు చెరిసమంగా టి.డి.పి. – పి.ఆర్.పీలు పంచుకుంటే – కేవలం కాంగ్రెస్ 3 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది.

కాని 'చిన్నమ్మ' వంతు వచ్చేసరికి 5 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధిక్యత పొందింది. శృంగవరపు కోట నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఓడిన చోట 'చిన్నమ్మ'కు పాతికవేల పై చిలుకు మెజార్టీ లభిస్తే, అర్బన్ ప్రాంతంలో ద్రోణంరాజు శ్రీనివాస్ 'మేడమ్' పుణ్యమా అని చావు తప్పి కన్నులొట్టబోయినట్లుగా, అతి స్వల్పంగా కేవలం 340 ఓట్ల మెజారిటీతో మాత్రమే బయటపడగలిగి, చివరకు చిన్నమ్మ భారీ మెజారిటీతో విశాఖలోక్‌సభకు ఎన్నిక కాగలిగిన అనుకూల వాతావరణం ఏర్పడింది. ప్రత్యర్థులు ఎన్ని మారీచ మాయలు చేసినా, ప్రజలు ఆ కుతంత్రాలను భగ్నం చేయగలిగారు. తస్మదీయులు ఆ సందర్భంలో కుమ్మరించిన ద్రవ్యం అంతా ఇంతా కాదు. అయినా ఆమె అతి తక్కువ ఖర్చుతో నెగ్గుకొచ్చిన తీరు కూడా అందరిని ఆశ్చర్యపరచింది. ఈనాటి ఎన్నికల వ్యయంతో పోలిస్తే, ఈ దంపతులిద్దరూ పోటీ చేసే చోట్ల వారు పెట్టే ఖర్చు చాలా తక్కువ. వామపక్షాలు, లోక్‌సత్తా లాంటి పార్టీలను మినహాయిస్తే అతి తక్కువ ఖర్చుతో ఇలా విజేతలైన లోక్‌సభ, శాసనసభ ప్రతినిధులు దగ్గుబాటి దంపతులేనన్నది నగ్నసత్యం గాక మరేమిటి?

ఇలా ఆమె ఎక్కడ పోటీచేస్తే అక్కడ క్రాస్ ఓటింగ్ పెద్ద ఎత్తున జరిగి విజయం సాధించే తీరును బట్టి ఆమె జనాకర్షక నాయకురాలనేది విస్పష్టంగా తేలిపోతుంది. ప్రతిపక్షాల బలం బాగా పెరిగి కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతున్నదన్న అభిప్రాయం నానాటికి ధృడపడుతున్న ప్రస్తుత క్లిష్టసమయంలో ఈ వీరవనితను కాంగ్రెస్ అధిష్టానం తన అవసరాలకు గాను ఆయుధంగా మలచుకోవాలి. యావత్ రాష్ట్రంలో అంతర్లీనంగా ఆమె పట్ల వున్న సద్భావనను గుర్తెరగాలి. ఆమె సాధించిన ఈ విజయాలు, ఘనతను చూసైనా మానవ సహజమైన ఈర్షాసూయలు ప్రక్కనబెట్టి కాంగ్రెస్ నావను దరి జేర్చడానికి పురంధేశ్వరి లాంటి వారికి సారధ్య బాధ్యతలు అప్పజెప్పాలి. కాంగ్రెస్ పార్టీకి ఆదరాభిమానాలు మూటగట్టాలంటే ఇంతకంటే మార్గాంతరం లేదు. రాష్ట్రమంతా విస్తృతంగా తగిన అధికారాలతో ఢిల్లీ పెద్దల చొరవ ఇందుకు కీలకంగా మారాలి. అప్పుడే తిరిగి పుంజుకోగలుగుతుంది. పూర్వ వైభవాన్ని సంతరించుకోగలుగుతుంది. తెనుగు పూదోటలో వసంతకోయిలై పంచమ స్వరంతో ఆమె ఆలపించే శుభఘడియలు కోసమై ఎదురుచూద్దాం...

❄ ❄ ❄ ❄ ❄ ❄ ❄


# తీరగ్రామాల్లో వసతుల కల్పనకు కృషి

## కలెక్టర్ అనితా రాజేంద్ర

తీరప్రాంత గ్రామం కనపర్తిలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కలెక్టర్ అనితా రాజేంద్ర అన్నారు. మంగళవారం నాగులుప్పలపాడు మండలం కనపర్తి గ్రామ పంచాయతీ శివారు గ్రామం చిన్నంగారి పుట్టపుపాలెంలో ఆమె పర్యటించారు. చేపలు రవాణా చేసుకోవడానికి రెడ్ క్రాస్ సాయంతో గ్రామస్థులకు ఆటోను అందజేశారు. అనంతరం రెడ్ క్రాస్ ప్రతినిధి చంచు చలమయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. గ్రామంలో ప్రజల జీవన భృతి మెరుగుపడటానికి రెడ్‌క్రాస్ చేస్తున్న కృషి అభినందించారు. విద్యలో వెనుకబడి ఉండటం కూడా మత్స్యకార గ్రామాలు అభివృద్ధి చెందకపోవడానికి ఒక కారణమని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం రు.3400 అంజేస్తోందని, రెడ్‌క్రాస్ ద్వారా మరికొంత సాయం అందేలా చూస్తామని అన్నారు. అనంతరం మత్స్యకారులకు రెడ్‌క్రాస్ నిర్మించిన చేపలు ఎండబెట్టే అరుగు, నిలువ గది, ఐస్ పెట్టెలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

**ఒక ఇంట్లో మూడు కుటుంబాలు :**

చిన్నంగారి పట్టపు పాలెంలో 1979 లో 40 మందికి ఇళ్ల పట్టాలు అందించారని, ఆ తర్వాత ఒక్కరికి కూడా తిరిగి నివేశన స్థలాలు అందించలేదని గ్రామకాపు పూర్ణారావు కలెక్టరు దృష్టికి తీసుకువెళ్లారు. నాడు ఇచ్చిన 40 పట్టాల స్థలంలోనే నేడు 105 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని కలెక్టరుకు వివరించారు. ఒక్కొక్క ఇంట్లో రెండు, మూడు కుటుంబాల వారు ఉండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ ఇళ్ల పట్టాలకు అనువైన ప్రభుత్వ స్థలం గుర్తించి నివేదిక పంపాలని తహశీల్దారు మెర్సీకుమారిని ఆదేశించారు. గ్రామంలో మద్యం గొలుసు దుకాణాలు తీసివేయించాలని మహిళలు కలెక్టరును వేడుకున్నారు. కార్యక్రమంలో ఎం.ఆర్.ఐ.లక్ష్మీ, వీఆర్వోలు వెంకటేశ్వరరెడ్డి, సూర్యనారాయణ, కొదండరామయ్య, గ్రామపెద్దలు చిన్నంగారి వెంకటేశ్వర్లు, నాగూరు, పాపయ్య, గ్రామకాపులు చక్రవర్తి, సున్నపు గోవిందు పాల్గొన్నారు.



# తెలుగు మహిళా లోకంలో 'మణిపూస'

## శ్రీమతి పురంధ్రీశ్వరి

- ఇలపావులూరి మురళీమోహనరావు
81433 18849



ఏప్రియల్ 22వ తేదీ మేడమ్‌గారి బర్త్‌డే. ఆ సందర్భంగా ప్రత్యేక సంచిక తెస్తున్నాం. మీరేదైనా స్పెషల్ ఆర్టికల్ ఇవ్వండి" అని గుండ్లకమ్మ పత్రిక సంపాదకులు, మిత్రులు శ్రీ కొండల రావు గారు ఫోన్ చేశారు. ఏదో అలవోకగా 'సరే' అన్నాను. కానీ ఆ తరువాత ఆలోచిస్తే నేను ఏం రాయగలనో నాకు స్ఫురించలేదు. నేను వందల కొద్దీ కథలు, నవలలు, రాజకీయ వ్యాసాలను రాశాను. నా కలంలో సిరా ఎప్పుడూ వరదలా ఉరకలెత్తుతుంది. సబ్జెక్టు గురించి ఒకసారి నిర్ణయించుకున్న తరువాత మళ్ళీ మళ్ళీ ఆలోచించుకునే అవసరం రాదు. కానీ మేడమ్ గురించి ఏం రాయాలి? ఆలోచన సాగలేదు. నా కలం ఎందుకు మొండికేసిందో నాకు అర్థం కాలేదు. నేను కవినైతే ఏ పద్య పంచరత్నాలో, నవరత్నాలనో కుమ్మరించి ఉండేవాడిని. ఉపమాలంకారాలకు తావుంటుంది కాబట్టి వ్యక్తులను సూర్యచంద్రులతో, లక్ష్మీ సరస్వతులతో పోలుస్తూ రంజింపచేస్తూ రాయచ్చు. కానీ వచనంలో అలాంటిది కొంచెం ఇబ్బంది కలిగిస్తాయి. మనం ఎవరి గురించి రాస్తున్నామో వారికి అతి పొగడ్తలు రుచించకపోవచ్చు. ప్రత్యేక సంచికలకు రాయడంలో ఇటువంటి సంకటాలుంటాయి.

సాధారణంగా ఒక వ్యక్తి – అందునా రాజకీయంగా, ఆర్థికంగా, సాంఘీకంగా ఉన్నతస్థానంలో ఉన్న వారి గురించి రాసేటప్పుడు – వారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారు? ఏం చదివారు? ఎవరిని వివాహం చేసుకున్నారు? పిల్లలెంతమంది? ఇలాంటి విషయాలే చర్విత చర్వణంగా వస్తుంటాయి. ఇలా పాడిన పాటే పాడటంలో ఫలితం ఏముంటుంది? కొత్తగా పాఠకులకు మనం అందించే సమాచారం ఏముంటుంది. అనే నేను ఆలోచిస్తాను. ఈ పాయింటును ఇంతకు ముందు ఎవరూ స్పృశించలేదు అని చదువరులు భావించినపుడే వ్యాసరచయిత అక్షరార్చనకు సాఫల్యత కలుగుతుంది. ఈ వ్యాసాన్ని ఆ దృక్కోణం నుంచే పాఠకులు చదువుతారని ఆశిస్తున్నాను.

## ఎన్టీయార్ భావుకత :

దివంగత ఎన్టీరామారావు మహా నటుడు అని చెబితే అందులో వింత ఏముంది? అది అందరూ ఏనాడో అంగీకరించి ఆయనను విశ్వవిఖ్యాత నటసార్వభౌముడని కీర్తించిన పరమసత్యం. ఎన్టీయార్‌ను పోలిన, సాటిరాగల మేటి నటులు తెలుగు సినిమా రంగంలో, భారత సినిమా రంగంలో చాలామంది ఉన్నారు. అయితే ఎన్టీయార్ పోషించినన్ని పాత్రలు ప్రపంచంలో ఏ సినిమా నటుడూ పోషించి మెప్పించలేదు. ఆయన పోషించిన పాత్రలను తిరిగి పోషించి మెప్పించిన వారు మాత్రం లేనేలేరు. ఎన్టీయార్ కడుపున జన్మించిన బాలకృష్ణ ఇటీవల శ్రీరామరాజ్యం సినిమాలో



రాముడి పాత్ర ధరిస్తే ప్రేక్షకులు మనసారా ఆస్వాధించలేకపోయారు. ఎన్టీయార్ గొప్పదనం అలాంటిది మరి.

ఎన్టీయార్‌కు ఏడుగురు కొడుకులు, నలుగురు కూతుళ్ళు, కుమారులందరికీ కేశవనామం చివరలో వచ్చేట్లు పేర్లు పెట్టారు. కుమార్తెలందరికీ శివనామం చివరలో వచ్చేట్లు పేర్లు పెట్టారు. అబ్బాయిల పేర్లకు చివర 'కృష్ణ' శబ్దం. అమ్మాయిల పేర్లకు చివర 'ఈశ్వరి' శబ్దం వస్తుంది. అయితే ఇందులో కూడా విచిత్రం కనిపించకపోవచ్చు. మిగిలిన ఆడపిల్లల పేర్లైన భువనేశ్వరి, లోకేశ్వరి, ఉమా మహేశ్వరి పేర్లు కొన్ని వేలమందికి ఉంటాయి. కానీ... ఐదు కోట్ల మంది తెలుగు మహిళల్లో ఏ ఒక్క మహిళకైనా 'పురంధ్రీశ్వరి' అన్న నామధేయం ఉన్నదా? ఎంత విచిత్రం! ఎక్కడా ఎవరికీ లేని నామధేయం కాబట్టే పత్రికలు కూడా ఈమె పేరును రకరకాలుగా రాస్తున్నాయి. కొంతమంది 'పురందరేశ్వరి' అని రాస్తున్నారు. మరికొంతమంది 'పురందేశ్వరి' అని రాస్తున్నారు. మరికొందరు పురంధ్రీశ్వరి' అని రాస్తున్నారు. వీటిలో 'పురంద' అనే పదానికి అర్థం లేదు. 'పురందరేశ్వరి' అన్న పదానికి కూడా సరైన అర్థం అన్వయం కావడం లేదు. 'పురందర' అంటే ఆకాశగంగ. గంగ వేరు. ఈశ్వరి వేరు. ఇక 'పురంధ్రీశ్వరి' అన్న పదం తీసుకుంటే 'పురంధ్రి' అనగా పెద్దకుటుంబం కలిగిన స్త్రీని పురంధ్రి అంటారు. సమాజంలోని ప్రతి ఒక్కరినీ తనవారుగా భావించే విశాల హృదయం కలిగిన స్త్రీని

'పురంధ్రి' అనవచ్చు. పార్వతీదేవి సృష్టిలోని ప్రతి ఒక్క ప్రాణినీ తన బిడ్డలుగా భావిస్తుందట. ఆ కోణంలోంచి చూస్తే – ప్రతి వారినీ తన వారిగా భావించి ఆదరించే మనస్తత్వం తన కుమార్తెకు ఉండాలని భావించి ఎన్టీయార్ ఆమెకు ఆ పేరు పెట్టాడేమోననిపిస్తోంది. ఏమైతేనేం? ఎన్టీయార్ భావుకతకు మనం జోహార్లర్పించాలి. పురంధ్రీశ్వరి జన్మించి ఏభై సంవత్సరాలు

## ఎన్టీయార్ చేసిన రెండు తప్పులు

సింహం కూడా భయపడే వ్యక్తిత్వం ఎన్టీయార్‌ది. సినిమా జీవితంలో రాజకీయ జీవితంలో కొదమ సింగంలా జీవించిన ఎన్టీయార్ – తన జీవితంలో రెండు తప్పులు చేశారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మంత్రిగా ఉంటూ మామపైనే పోటీ చేస్తానని బీరాలు

ఇక ఎన్టీయార్ చేసిన రెండో తప్పేంటంటే – పురంధ్రీశ్వరిని రాజకీయాల లోకి తన వారసురాలిగా తీసుకురాకపోవడం. నమ్మి ఆదరించిన అల్లుడు వెన్నుపోటు పొడిచి చంపేశాడు. కుటుంబానికే పరిమితం అని ఆయన భావించిన కూతురు – తండ్రి కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేసింది.



దాటినా, ఆ పేరు కలిగిన మహిళ భారత దేశంలో మరొకరు లేరని చెప్పవచ్చు. తెలుగుజాతి మొత్తం గర్వించాలి. ఎన్టీయార్ దార్శనికత, ఊహాశక్తి ఎంతగొప్పదో కానీ– కేంద్ర మానవ వనరుల శాఖామంత్రిగా– నూటపది కోట్ల భారతీయులకు ఆమె కుటుంబ పెద్దగా రాణిస్తున్నారు. మానవ వనరుల శాఖకు ఆమె అంతర్జాతీయ యవనికల మీద సరికొత్త ఊపిరిపోశారు. ఎన్టీయార్‌కున్న బహు సంతానంలో ఆమె ఒక్కరే ఎవరూ ఊహించని ఎత్తుకు ఎదిగారు. వరుసగా మానవ వనరుల శాఖకు మంత్రిగా మరెవరైనా పనిచేశారా మునుపు?

పలికి – ఒక సాధారణ వ్యక్తి చేతిలో ఎన్నికలలో ఓడిపోయిన అల్లుడు చంద్రబాబు నాయుడును నాదెండ్ల, నల్లపురెడ్డి, ఉపేంద్ర లాంటివారు హెచ్చరిస్తున్నా వినకుండా – చంద్రబాబును పార్టీలో చేర్చుకోవడం మొదటిది. ఫలితం – పుష్కరం తిరక్కుండానే – నిండు నూరేళ్ళు జీవిస్తాడని నమ్మినవారిని హతాశులను చేస్తూ – అల్లుడు పెట్టిన క్షోభకు తన ప్రాణాలనే మూల్యంగా చెల్లించాడు. ఎవరేమనుకున్నా – ఎన్టీయార్ అకాలమరణానికి అల్లుడు చంద్రబాబు పెట్టిన మానసిక క్షోభే కారణమని పదికోట్ల ఆంధ్రులు ఈ నాటికీ నమ్ముతున్నారు.

## జీవితంలో ఎన్ని వైరుధ్యకోణాలు !

ఇవాళ ఎన్టీయార్ బ్రతికుంటే పురంధ్రీశ్వరిని చూసి – ఉప్పొంగిపోయేవాడు కన్న కూతురు జీవితంలో ఎంత ఎదిగిందో చూస్తూ 'నా కూతురు' అని తొడగొట్టేవాడు.

కానీ ఎన్టీయార్‌కు ఆ అదృష్టం లేదు. 1995లో తెలుగుదేశం పార్టీలో సంక్షోభం ఏర్పడి తన అల్లుడే తన చాపకిందికి నీరు తెచ్చాడని ఎన్టీయార్ చివరి వరకు గ్రహించలేకపోయాడు. అసలా సంఘటనలు స్మరించుకుంటేనే కడుపులో దేవినట్లు

అవుతుంది. అంతకు ముందే పురంధ్రీశ్వరిని తన వారసురాలిగా ఎన్టీయార్ ప్రకటించి నట్లయితే ఇవాళ తెలుగుదేశం పార్టీ ఇంతగా భ్రష్టు పట్టిపోయేది కాదు. అత్యున్నత విద్యావంతురాలు, మేధావి, అపారలోకజ్ఞానం కలిగిన పురంధ్రీశ్వరిని ఎన్టీయార్ సరిగ్గా అంచనా వెయ్యలేకపోయాడా? ప్రస్తుత రాజకీయాలను పరిశీలిస్తున్న వారికి అందులో దోషం ఏమీ కనిపించదు. నెహ్రూ అంతటి మేధావి, మహానాయకుడు – తన కుమార్తె దురదృష్టం ఆమెది కాదు. పదికోట్ల ఆంధ్రులది. వారసత్వ రాజకీయాలకు ఎన్టీయార్ విముఖం. తాను ముఖ్యమంత్రిగా ఉండగా కుటుంబసభ్యులెవరినీ రాజకీయాలలో జోక్యం చేసుకోనీయలేదు. ఆ నిజాయితీయే ఇవాళ పురంధ్రీశ్వరిని తెలుగుదేశం పార్టీకి దూరం చేసింది. చంద్రబాబు నాయుడిని కాకుండా పురంధ్రీశ్వరిని ప్రోత్సహించినట్లయితే ఈనాడు ఆంధ్రప్రదేశ్ గర్వించదగ్గ స్థాయిలో ఉండేది. జేబులోని వజ్రాన్ని విస్మరించి ఎక్కడో వెంకటేశ్వరరావు, శ్రీమతి పురంధ్రీశ్వరి పైన చెప్పిన మూడు జంటల కలయిక అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఎన్టీయార్ కుటుంబానికి సన్నిహితులైన సినిమారంగానికి చెందిన కొందరు ప్రముఖులు ఈ వ్యాసరచయితతో చెప్పిన మాట అది. ఇద్దరూ అత్యున్నత విద్యావంతులు. ఒకరు వైద్యశాస్త్రంలో, మరొకరు రత్నశాస్త్రంలో! సంకల్పబలంలో ఇద్దరూ వజ్రసములు. రాజకీయ రంగంలో చిరకాలంగా ప్రకాశిస్తున్న



ఇందిరను వారసురాలిగా తెచ్చాడు. శరద్‌పవార్ తన కుమార్తెను సునీల్ దత్ తన కుమార్తెను వారసులుగా తెచ్చారు. ఎవరైనా కాదన్నారా? పురంధ్రీశ్వరి వంటి విజ్ఞాన ఖని ఎన్టీయార్ వెంట తొలినుంచి ఉండినట్లయితే – ఇవాళ తెలుగు దేశం కాంట్రాక్టర్లు, ధనవంతుల పార్టీలా కాక బడుగు, బలహీనవర్గాల పార్టీగా ఉండేది. తన అపార మేధస్సుతో రాష్ట్రాన్ని మరో గుజరాత్‌లా నిలిపేది.

ఉన్న గులకరాయిని తెచ్చుకున్నందుకు ఎన్టీయార్‌కు తగిన శాస్తి జరిగింది. ఎన్టీయార్ అభిమానులకు ఇది తీరని ఆవేదన.

## అన్యోన్య దాంపత్యం :

సీతారాములు, లక్ష్మీనారాయణులు, పార్వతీ పరమేశ్వరులు... అన్యోన్య దాంపత్య జీవితాన్ని గడిపేవారికి మన సమాజం ప్రసాదించిన బిరుదులు ఇవి. డాక్టర్ దగ్గుబాటి రత్నకణికలు! ఇద్దరూ నిగర్వులు! ఒకరినొకరు అమితంగా గౌరవించుకుంటారు. భర్త చేత 'చిన్నమ్మ' అని పిలిపించుకునే అదృష్టవంతులైన సతీమణులు ఎంతమంది ఉంటారు సమాజంలో? భార్యను 'చిన్నమ్మ' అని గౌరవించే భర్తలు ఎంతమంది ఉంటారు? ముప్పై మూడు సంవత్సరాల వారి అనురాగ దాంపత్యం ఈ తరం వారికే కాదు. ఏ తరం వారికైనా ఆదర్శం. భార్యభర్తలిరువురు పదిమందిలో ఒకరినొకరు ప్రశంసించుకోవడం

చాలా అరుదుగా చూస్తుంటాం. కానీ వెంకటేశ్వరరావు, పురంధ్రీశ్వరి ఒకరినొకరు మెచ్చుకుంటూ మాట్లాడుకుంటుంటే వినేవారికి ఎంతో ముచ్చట కలుగుతుంది. భర్త రచయితగా కూడా ఖ్యాతి గడించారు. భర్త రచనలను భార్య ప్రశంసించడం, భార్య సమర్ధతను భర్త సదా శ్లాఘించడం, ఇద్దరూ కలసి ఇంటర్వ్యూలివ్వడం ఆ దంపతుల సంస్కార సంపదను తెలియజేస్తుంది. స్త్రీ లోకమంతా గర్వించాల్సిన విషయమేమిటంటే – సాధారణంగా ప్రతి పురుషుడి విజయాల వెనుక ఒక స్త్రీ ఉంటుందంటారు మన పెద్దలు. కానీ శ్రీమతి పురంధ్రీశ్వరి సాధించిన ఘన విజయాల వెనుక డాక్టర్ గారి ప్రోత్సాహం, ప్రాఖర్యము మెండుగా ఉన్నాయనడంలో అణుమాత్రం సందేహం లేదు.

## అవినీతికి ఆమడదూరంలో

రాజకీయం, అవినీతి కవలపిల్లల్లాంటివి. ఈ రోజుల్లో చిన్న కౌన్సిలర్ స్థాయి వ్యక్తి తన పదవీకాలం ముగిసేనాటికి కోటీశ్వరుడౌతున్నాడు. అవినీతికి పాల్పడనిదే రాజకీయాలు చెయ్యలేమని సాధారణ కార్యకర్త కూడా బలంగా నమ్ముతున్న దౌర్భాగ్యయుగంలో జీవిస్తున్నాము. ఇవాళ రాజకీయాలలో ఏ పార్టీ చూసినా అవినీతి మరకలు అంటని నాయకుడు దుర్భిణీ వేసి వెతికినా కనిపించడం లేదు. అవినీతికి కడు దూరంగా మసలుతారని కమ్యూనిస్టు పార్టీల గురించి మనం చెప్పుకుంటాం. కానీ వారు కూడా అందుకు అతీతులు కారని ఇటీవలే మద్యం ముడుపుల కుంభకోణం ద్వారా వెలుగులోకి రావడం చూసి జనం దిగ్భ్రాంతి చెందారు.


ఇటువంటి రోజుల్లో ఏడు సంవత్సరాల నుంచీ కేంద్రమంత్రిగా అధికారంలో ఉన్న శ్రీమతి పురంధ్రీశ్వరి మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదు. రాష్ట్రాలలో, కేంద్రంలో అవినీతి ఆరోపణలు లేని నాయకులే లేరు. కానీ మన తెలుగింటి ఆడపడుచు మీద ఆమె వైరి పక్షాలు కూడా ఇంతవరకు ఎలాంటి ఆరోపణలు చెయ్యడానికి సాహసించలేదు. ఆమె కార్యనిర్వహణ మీద ఇంతవరకూ ఎలాంటి విమర్శలు రాలేదు. పురంధ్రీశ్వరి సాధించిన ఘనవిజయాలలో దీన్ని ప్రధానంగా చెప్పుకోవాలి. రాష్ట్రపతి, ప్రధాని, కేబినెట్ మంత్రులతో పాటు అంతర్జాతీయ నేతలు సైతం ఆమె దీక్షాదక్షతలను వేనోళ్ళ పొగుడుతున్నారంటే అది తెలుగుజాతికే గర్వకారణం. కాదంటారా?

## అన్నీ మెచ్చుతునకలే!

జనకుడి సమ్మోహనరూపాన్ని పుణికిపుచ్చుకున్న శ్రీమతి పురంధ్రీశ్వరి బహుభాషాకోవిదురాలు. నాలుగైదు భాషలలో అనర్గళంగా మాట్లాడగలిగిన ప్రాజ్ఞ. పదిమందినీ ఆకట్టుకునేలా ప్రసంగించే పొడిమి. ఆమెకు వెన్నతో పెట్టినవిద్య. అత్యంత మృదువుగా వేదికల మీద ఆమె ఉపన్యసిస్తుంటే కలకోయిల కుహుకహూరావాల్లా ఉంటుంది. వినేవారికి అది విశ్వవిద్యాలయాలలో కావచ్చు, ఐక్య రాజ్యసమితిలో కావచ్చు లేదా సినిమా వేడుకైనా కావచ్చు. ఆమె నుండి దృష్టి మరల్చడం ఆదిదేవుడికైనా సాధ్యం కాదు. నలభైరెండు సంవత్సరాల పాటు గడపదాటని జీవితాన్ని గడిపిన పురంధ్రీశ్వరికి ఇటువంటి వాగ్ధాటి, ప్రాసంగిక ప్రావీణ్యత, కార్యనిర్వహణాదక్షత ఎలా అబ్బాయో తలుచుకుంటే ఆశ్చర్యం వేయదూ?

పదికోట్ల మంది తెలుగువారికి 'అన్న' నందమూరి తారకరాముని తనయ రేపటి ఎన్నికలలో ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేసినా – అన్న స్థాపించిన తెలుగుదేశం పార్టీ తన అభ్యర్థిని నిలబెట్టకుండా శ్రీమతి పురంధ్రీశ్వరిని సమర్థించడం వారి కర్తవ్యం.

శ్రీమతి పురంధ్రీశ్వరి తన రాజకీయ జీవితంలో మరిన్ని విజయాలను సాధించి ఇందిరా గాంధీ, మార్గరెట్ థాచర్ వంటి రాజనీతిజ్ఞురాళ్ళ కంటే మిన్నగా భాసిల్లాలని ఆకాంక్షిస్తూ – ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.



# కొత్త రాష్ట్రపతి ఎవరో!




**దేశానికి మొట్టమొదటి మహిళా రాష్ట్రపతి... ప్రతిభాదేవీసింగ్ పాటిల్. 2007 జూలై 25వ తేదీన బాధ్యతలు స్వీకరించిన ఆమె.. సుమారు మరో నాలుగు నెలలే ఆ పదవిలో ఉంటారు. జూలై నెలాఖరులోపే కొత్త రాష్ట్రపతిని ఎన్నుకోవాల్సి రావడంతో ఇప్పుడు అందరి దృష్టి అటువైపు మళ్లింది. కానీ... ఈసారి రాష్ట్రపతి ఎన్నికలలో చిత్రమైన అంశాలు చాలా ఉన్నాయి. అధికార పక్షమైన యూపీఏకు గానీ, ప్రధాన ప్రతిపక్షమైన ఎన్డీయేకు గానీ నేరుగా తమ సొంత బలంతో రాష్ట్రపతిని ఎన్నుకోగల సామర్థ్యం లేదు!! తప్పనిసరిగా ప్రాంతీయ పార్టీల మద్దతుపై ఆధారపడాల్సిందే. అందుకే ఈసారి రాష్ట్రపతి ఎన్నికలలో ప్రాంతీయ పార్టీలే కీలకం కానున్నాయి. ఇవన్నీ ఒక్క మాట మీద నిలబడితే... చచ్చినట్లు యూపీఏ లేదా ఇటు ఎన్డీయే ఎవరో ఒకరు వీరు చెప్పిన అభ్యర్థికే మద్దతివ్వాల్సిందే. అన్ని రాష్ట్రాల్లోని ఎమ్మెల్యేలు, వారు ఎన్నుకున్న రాజ్యసభ సభ్యులతో పాటు ప్రజలు నేరుగా ఎన్నుకునే లోక్‌సభ సభ్యులంతా కలిసి ఎలొక్టరల్ కాలేజిగా ఏర్పడి రాష్ట్రపతిని ఎన్నుకుంటారు.**

దేశంలో రాజకీయ పరిస్థితి చిత్రంగా ఉంది. యూపీఏ కూటమికి గానీ, ఎన్డీయే కూటమికి గానీ సొంతంగా రాష్ట్రపతిని ఎన్నుకునే బలం లేదు. కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూపీఏలో ప్రధాన పార్టీలు తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, ఎన్సీపీ, ఆర్జేడీ, నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్‌తో పాటు వీటన్నింటికీ ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలందరి ఓట్లు విలువ కలిపితే ... మొత్తం ఎలక్టొరల్ కాలేజి ఓట్ల విలువలో 41% మాత్రమే! ఇక బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీయేలో జేడీ(యూ), అకాలీదళ్, శివసేన, జేఎంఎం, ఏజీపీ లాంటి పార్టీలున్నాయి. వీటన్నింటి ఓట్ల విలువ కలిపితే ఎలక్టొరల్ కాలేజి ఓట్ల విలువలో 28%. ఇక అటు యూపీఏ, ఇటు ఎన్డీయే రెండు వర్గాలకూ దూరంగా ఉండి.. రాష్ట్రాల్లో కీలక స్థానాల్లో

ఉన్న పార్టీలు సమాజ్‌వాదీ, అన్నా డీఎంకే, సీపీఎం, సీపీఐ, బీఎస్పీ, టీడీపీ, జేడీ (ఎన్). ఎలక్టొరల్ కాలేజిలో ఓట్ల విలువలో 24% ఉంది. ఇక మిగిలిన చిన్నా చితకా పార్టీలు, స్వతంత్ర సభ్యులను కలిపితే వారి ఓట్ల విలువ 7 శాతం. కొత్త రాష్ట్రపతిగా బరిలో ఉండేందుకు అవకాశం ఉన్న అభ్యర్థులు.

**1. హమీద్ అన్సారీ :**



ప్రస్తుతం ఉపరాష్ట్రపతి గా వున్న హమీద్ అన్సారీ రాష్ట్రపతి అభ్యర్థిగా పరిశీలనలో ఉన్నారు. గతంలో ఎంతోమంది ఉపరాష్ట్రపతిగా వుంటూ రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. ఇదే సాంప్రదాయాన్ని యు.పి.ఎ. ప్రభుత్వం పరిశీలిస్తే హమీద్ అన్సారీకి అవకాశం దక్కవచ్చు.

**2. ప్రణమ్ ముఖర్జీ :**




76 సంవత్సరాలు కల్గిన ప్రణమ్‌ముఖర్జీ సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా అనేక పదవులు పొందారు. రాష్ట్రపతి భవన్‌లోకి ప్రవేశించాలనే కోరికతో ప్రణమ్ ముఖర్జీ వున్నారు. కానీ సోనియా గాంధీ మాత్రం మరికొంత కాలం అతని సేవలను పార్టీకి ఉపయోగించుకోవాలని వున్నది.

**3. కరణ్ సింగ్ :**



కరణ్‌సింగ్ 80 సంవత్సరాల వయస్సు కలిగిన రాజ్యసభ సభ్యుడు. రాజరిక కుటుంబానికి చెందిన కరణ్‌సింగ్ మంచి పరిపాలనాదక్షుడు.

**4. శ్యామ్ పిట్రోడా :**




ప్రధానమంత్రి సాంకేతిక సలహాదారుగా పనిచేస్తున్న శ్యామ్‌పిట్రోడా మంచి మేధావి. రాజీవ్ గాంధీ సహచరుడు. భారత టెలీకమ్యూనికేషన్ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారు. ఇటీవల ఉత్తరప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీకి సహకారిగా ఉన్నారు. రాష్ట్రపతి అభ్యర్థిగా అన్ని అర్హతలు వుండి సమర్థుడైన వ్యక్తిగా పిట్రోడాకు అవకాశం రావచ్చు.

**5. మీరాకుమారి :**



ఐదు సార్లు పార్లమెంటు సభ్యురాలుగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం లోక్‌సభ తొలిమహిళా స్పీకర్‌గా వున్నారు. క్రమశిక్షణ కల్గిన కాంగ్రెస్ కార్యకర్త మరియు పరిపాలనా దక్షురాలు. యు.పి.ఎ. ప్రభుత్వం కనుక రెండవసారి రాష్ట్రపతిగా మహిళను నియమించాలని కోరుకుంటే మీరాకుమారికి మాత్రమే అవకాశం దక్కుతుంది.

**6. శివరాజ్‌పాటిల్ :**



గత రాష్ట్రపతి ఎన్నికల సమయంలో శివరాజ్‌పాటిల్ పేరు వినిపించినప్పటికీ చివరి నిమిషంలో లెఫ్ట్ పార్టీలు మరియు యు.పి.ఎ. భాగస్వాముల పార్టీలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ఇతని పేరు ఉపసంహరించారు. సోనియా విధేయత కల్గి స్వతంత్ర్య భావాలు కలిగిన వ్యక్తి శివరాజ్‌పాటిల్. ఈసారి ఇతను పేరును కూడా పరిశీలించే అవకాశం వుంది.

**7. ఎ.పి.జె. అబ్దుల్ కలాం :**

గతంలో అన్నా డి.ఎం.కె. సమాజ్‌వాద పార్టీ, తెలుగుదేశం పార్టీ ప్రతిపాదనతో రాష్ట్రపతిగా పనిచేసిన అబ్దుల్ కలాం పేరు గత ఎన్నికలలో రెండవసారి ప్రతిపాదన వచ్చినప్పటికీ యు.పి.ఎ. ప్రభుత్వం తిరస్కరించింది. యన్.డి.ఎ., పక్షాలు ఈ సారి కూడా అబ్దుల్ కలాంను రంగంలోకి దించే అవకాశాలు ఉన్నాయి.

# 'ఉగ్ర' నిరోధంతోనే బంధం పటిష్టం

## జర్దారీకి స్పష్టం చేసిన ప్రధాని మన్మోహన్

అంతర్జాతీయం



ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవడం ద్వారానే ఉభయ దేశాల నడుమ ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడగలవని ప్రధాని మన్మోహన్‌సింగ్, పాకిస్తాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీకి స్పష్టం చేశారు. ముంబై దాడులకు కారకులైన హఫీజ్ సయీద్ తదితర ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పారు. అజ్మీర్‌లోని సుప్రసిద్ధ మొయినుద్దీన్ చిస్తీ దర్గాను సందర్శించేందుకు తనయుడు బిలావల్ సహా కొందరు అధికారులతో కలిసి మధ్యాహ్నం 12.10 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నారు. ప్రధాని మన్మోహన్‌సింగ్ నివాసంలో మధ్యాహ్నం విందు అనంతరం ద్వైపాక్షిక అంశాలపై సుమారు 40 నిమిషాలు చర్చించారు. ఆపై అజ్మీర్‌లో దర్గా సందర్శనతో పర్యటనను ముగించుకొని రాత్రికి స్వదేశం చేరుకున్నారు. ఉభయ దేశాలకూ ఉగ్రవాదమే పెను సమస్య అని, దీనిపై చర్యల ఆధారంగానే భారత ప్రజలు ఉభయ దేశాల ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని అంచనా వేస్తారని ప్రధాని మన్మోహన్ స్పష్టం చేసినట్లు భారత విదేశాంగ కార్యదర్శి రంజన్ మథాయి చెప్పారు. పాకిస్థాన్ భూభాగంపై భారత వ్యతిరేక చర్యలను అరికట్టేందుకు హఫీజ్ సయీద్ సహా ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవడం అవసరమని ప్రధాని చెప్పినట్లు తెలిపారు. సయీద్ వ్యవహారంపై ఉభయ దేశాలూ మరింతగా చర్చించాల్సి ఉందని జర్దారీ అన్నారు. త్వరలోనే సమావేశం కానున్న ఉభయ దేశాల హోం కార్యదర్శులు ఈ అంశంపై చర్చిస్తారని ఉభయ నేతలూ తెలిపారు. కాశ్మీర్ సహా సర్‌క్రీక్, సియాచిన్ వంటి సరిహద్దు సమస్యలను జర్దారీ ప్రధానంగా ప్రస్తావించారు. ఈ సమస్యలన్నింటి పరిష్కారం కోసం అంచెలంచెలుగా ముందుకు సాగాలని ఉభయ నేతలూ అంగీకరించినట్లు రంజన్ మథారి తెలిపారు. జర్దారీతో భేటీ అనంతరం ప్రధాని మన్మోహన్‌సింగ్ మీడియాతో మాట్లాడుతూ, ద్వైపాక్షిక సంబంధాలను ప్రభావితం చేసే పలు సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను కనుగొనే దిశగా ముందుకు సాగాలని ఉభయ దేశాలూ అంగీకారానికి వచ్చినట్లు చెప్పారు. జర్దారీతో చర్చలు స్నేహపూరిత వాతావరణంలో నిర్మాణాత్మకంగా సాగినట్లు తెలిపారు. చర్చలు


ఫలప్రదమయ్యాయని జర్దారీ చెప్పారు. పాక్ పర్యటనకు రావాలన్న జర్దారీ ఆహ్వానాన్ని మన్మోహన్‌సింగ్ మన్నించారు. ఉభయులకూ వీలైన తేదీల్లో వస్తానని హామీ ఇచ్చారు. ద్వైపాక్షిక సంబంధాలు సాధారణ స్థితికి చేరుకోవాలన్నదే తమ ఆశయమని అన్నారు.

**జర్దారీకి ప్రధాని విందు :**

జర్దారీ గౌరవార్థం ప్రధాని ఏర్పాటు చేసిన విందుకు ప్రత్యేకంగా 20 మంది అతిథులను ఆహ్వానించారు. విందుకు హాజరైన వారిలో భారత విదేశాంగ మంత్రి ఎస్.ఎం.కృష్ణ, హోంమంత్రి చిదంబరం, కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ, బీజేపీ నేతలు అద్వానీ, సుష్మాస్వరాజ్, పాక్ అంతర్గత వ్యవహారాల మంత్రి రెహమాన్ మాలిక్ తదితరులు ఉన్నారు. వారితో పాటు మంత్రి బన్సల్, జాతీయ భద్రతా సలహాదారు శివశంకర్ మీనన్, విదేశాంగ కార్యదర్శి రంజన్ మథాయి తదితరులు కూడా విందుకు హాజరయ్యారు. మన్మోహన్, రాహుల్‌లతో కలసి చేసిన విందును తాను, తన తండ్రి ఆస్వాదించినట్లు బిలావల్ 'ట్విట్టర్' ద్వారా తెలిపారు. ఈ విందుకు కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ కూడా హాజరు కావాల్సి ఉన్నా, అనివార్య కారణాల వల్ల తాను రాలేకపోతున్నట్లు ఆమె సమాచారం పంపారు. చైనాతో భారత్‌కు లోగడ సరిహద్దు సమస్యలు ఉన్నా, ప్రస్తుతం చైనాతో మెరుగైన వాణిజ్య సంబంధాలను ఎలా కొనసాగించగలుగుతున్నారని మన్మోహన్‌ను జర్దారీ ఆసక్తిగా అడిగారు. సరిహద్దు సమస్యల పరిష్కారానికి ఉభయ దేశాలూ కృషి చేసినట్లు మన్మోహన్ ఆయనకు బదులిచ్చారు.

**దర్గాకు జర్దారీ 5 కోట్ల విరాళం :**

ప్రధాని మన్మోహన్‌తో విందు అనంతరం పాక్ అధ్యక్షుడు జర్దారీ బృందం ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి జైపూర్ చేరుకుంది. అక్కడి నుంచి హెలికాప్టర్లలో అజ్మీర్‌లోని ఘుగ్రా హెలిప్యాడ్ వద్ద దిగారు. అనంతరం రోడ్డు మార్గంలో 12.3 కిలోమీటర్ల దూరంలో ఉన్న దర్గాకు చేరుకొని ప్రార్థనలు జరిపారు. దర్గాకు పదిలక్షల డాలర్ల (రూ.5.11 కోట్లు) విరాళాన్ని ప్రకటించారు. జర్దారీ బృందంలోని సభ్యుడు ఒకరు ఆయన తరుపున ఈ ప్రకటన చేశారని దర్గాకు చెందిన అంజుమన్ కమిటీ ఉపాధ్యక్షుడు సయ్యద్ ఖలీముద్దీన్ ఛిస్తీ వెల్లడించారు. తనయుడు బిలావల్, అంతర్గత వ్యవహారాల మంత్రి రెహమాన్ మాలిక్ సహా 44 మంది సభ్యుల ప్రతినిధి బృందంతో కలసి జర్దారీ దర్గాను సందర్శించుకున్నారు. ఛిస్తీ సమాధి వద్ద ఇరవై నిమిషాలు ప్రార్థనల్లో గడిపి, 42 మీటర్ల చాదర్‌ను కానుకగా సమర్పించి, పుష్ప నివాళి అర్పించారు. మానవాళికి అనుకూల పరిస్థితులు కల్పించాలని తాను ప్రార్థించినట్లు జర్దారీ దర్గాలోని సందర్శకుల పుస్తకంలో రాశారు. దర్గాకు ఇటీవల ప్రకటించిన విరాళాల్లో జర్దారీ ప్రకటించిన విరాళమే పెద్ద మొత్తమని అంజుమన్ కమిటీ వర్గాలు తెలిపాయి.



**నోరూరించిన వంటకాలు...**

పాక్ అధ్యక్షుడు జర్దారీకి ప్రధాని మన్మోహన్ నోరూరించే పలు భారతీయ వంటకాలను రుచిచూపించారు. దక్షిణాది ప్రత్యేకమైన మినీ మసాలా దోస, ఈశాన్య భారతంలో తయారయ్యే సందేశ్, ఉత్తర భారతంలో విరివిగా తినే కబాబ్‌లు సహా పలు రకాల పదార్థాలను శాఖాహారుల కోసం ఏర్పాటు చేశారు. ఇక, మాంసాహార ప్రియులకు జైతూని మర్గ్ సీఖ్, గోస్త్ బెర్రా కబాబ్, మటన్‌తో తయారైన కరేలీ బాల్ గోస్త్, చికెన్‌తో చేసిన ముర్గ్ కోఫ్తా మఖ్ని, గొర్రెపిల్ల మాంసంతో వండిన సికందరీ ఖుస్క్ రాన్‌లను వడ్డించారు. వీటితో పాటు గోధుమ రొట్టెలను పెట్టారు. చూడగానే నోట్లో వేసుకోవాలనిపించే వివిధ రకాల కూరగాయలతో తయారు చేసిన 'అవియల్' కూడా మెనూలో ఉంది. అన్ని వంటకాలూ వేటికవే నోరూరించాయి.

For e-magazine
Please visit us :
www.gundlakamma.com

# ప్రపంచతత్వవేత్తలు - వీరే

| | | | |
|---|---|---|---|
| 1. కమ్యూనిస్టు తత్వవేత్త | కారల్ మార్క్స్ | 18. అద్వైత తత్వవేత్త | రాధాకృష్ణ |
| 2. ప్రజాస్వామిక తత్వవేత్త | జాన్ డ్యూయీ | 19. అద్వైత తత్వవేత్త | శంకరాచార్యులు |
| 3. నవ్యవాస్తవిక తత్వవేత్త | శామ్యూల్ అలెగ్జాండర్ | 20. విశిష్టాద్వైత తత్వవేత్త | రామానుజాచార్యులు |
| 4. ప్రెగ్మాటిస్టు తత్వవేత్త | విలియం జేమ్స్ | 21. ద్వైత తత్వవేత్త | మధ్వాచార్యులు |
| 5. నిశ్చితార్థతత్వవేత్త | జాన్ స్టూవర్ట్‌మిల్ | 22. అతీత ప్రేరణ తత్వవేత్త | ఇమాన్యుయల్ కాన్ట్ |
| 6. పరిణామతత్వవేత్త | హెర్బర్ట్ స్పెన్సర్ | 23. అఖండ భావతత్వవేత్త | ఫ్రెడరిక్ హెగెల్ |
| 7. అతీత మానవతత్వవేత్త | ఫ్రెడరిక్ నీషే | 24. అస్తిత్వతత్వవేత్త | సోరెన్ కీర్కెగార్డ్ |
| 8. హేతువాద తత్వవేత్త | బెర్ట్రెన్డ్ రస్సెల్ | 25. సాంఘిక శాస్త్రవేత్త | అగస్టే కామ్టే |
| 9. మానవత్వ తత్వవేత్త | యం.యన్.రాయ్ | 26. సమన్వయ భావతత్వవేత్త | జోషయారాయిస్ |
| 10. స్వాభావిక తత్వవేత్త | జాన్ పాల్ సార్త్రె | 27. కన్‌ఫ్యూసియన్ భావతత్వవేత్త | మెన్సియస్ |
| 11. దివ్యజ్ఞానతత్వవేత్త | జిడ్డు కృష్ణమూర్తి | 28. అహేతుక తత్వవేత్త | యల్.ఐ. షెష్టావ్ |
| 12. గణిత శాస్త్రతత్వవేత్త | వైట్ హెడ్ | 29. ప్రేరణ సిద్ధాంతతత్వవేత్త | ఎర్నెస్ట్ మ్యాచ్ |
| 13. సృజనాత్మక తత్వవేత్త | హెన్రీ బెర్గ్ సన్ | 30. ఆర్యసమాజ తత్వవేత్త | దయానంద సరస్వతి |
| 14. నిస్సంకల్ప తత్వవేత్త | ఆర్థర్ షోపనార్ | 31. విజ్ఞాన సమన్వయ తత్వవేత్త | వ్లాడిమీర్ సొలోయావ్ |
| 15. వైయుక్తిక తత్వవేత్త | నికోలస్ బర్ డ్యావ్ | 32. దివ్యదర్శన తత్వవేత్త | అనిబిసెంట్ |
| 16. తార్కిక నిశ్చితార్థ తత్వవేత్త | ఎ.జె. అయ్యర్ | 33. కన్‌ఫ్యూసియన్ వాస్తవిక తత్వవేత్త | సూన్‌చూ |
| 17. సంపూర్ణైక్యతత్వవేత్త | సైమన్ డ్విగోవిచ్ ఫ్రాంక్ | | |

**వలేటి వెంకటేశ్వర్లు**, రాష్ట్రపతి అవార్డు గ్రహీత


## గుండ్లకమ్మ మాస పత్రికకు చందా దారులుగా చేరాలనుకుంటున్నారా!

రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక సర్కులేషన్ కలిగి మల్టీ కలర్‌తో గ్రామీణ ప్రాంతమునుండి వెలువడుతూ, పాఠకుల విశేష ఆదరాభిమానాలు పొందుతున్న "గుండ్లకమ్మ" మాస పత్రికకు చందాదారులుగా చేరండి ప్రతి నెల మీ ఇంటికి పోస్టు ద్వారా తెప్పించుకోండి.

**రెండు సంవత్సరముల చందా రూ.200/- లను**

**"అఖిల్ పబ్లికేషన్స్" పేరుతో డి.డి. లేదా యం.ఓ.ను**

మీ పూర్తి అడ్రస్సుతో ఈ క్రింది చిరునామాకు పంపగలరు...

**అఖిల్ పబ్లికేషన్స్, కాకాని పాలెం, అద్దంకి. ప్రకాశం జిల్లా. ఫోన్: 98485 59566**

స్థానికం

# సమస్యల పరిష్కారానికే వార్డుల పర్యటన : గొట్టిపాటి



అద్దంకి పట్టణంలో వార్డుల వారీగా సమస్యలు తెలుసుకొని ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయించి పరిష్కరించేందుకు పర్యటనలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. అద్దంకి పట్టణంలోని గరటయ్య కాలనీ, కాకానిపాలెం, యాదవ బజార్, మౌలానగర్, కొత్తదామావారిపాలెం ప్రాంతాల్లో ఎమ్మెల్యే రవికుమార్ కాలినడకన అధికారులతో కలిసి పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యలను అడిగితెలుసుకున్నారు. గరటయ్య కాలనీ లో ఇళ్ళపై విద్యుత్ లైన్ సమస్య కొంతమేర పరిష్కారమైందని, కొన్ని బజారుల్లో విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయాలని,మిగిలిపోయిన రోడ్లును నిర్మించాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఇళ్ళ మంజూరు చేయాలని కోరారు. అన్ని రోడ్లను నిర్మించేందుకు, అర్హులకు ఇళ్ళు కేటాయించేందుకు, కల్వర్టుల నిర్మాణానికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాకానిపాలెంలో రోడ్డు శుభ్రం చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాల గురించి అడిగి తెలుసుకున్నారు. పని విభజన, పనిచేసే వేళల గురించి అడిగారు. యాదవబజారులో మంచినీరు సరిగ్గా రావడం లేదని ఫిర్యాదు చేశారు. వెనుకబడిన వర్గాలు నివసించే మౌలానగర్‌లో సమస్యలు కోకొల్లలుగా ఉండటానికి ఎమ్మెల్యే గుర్తించారు. ప్రధానంగా సైడ్ డ్రైన్‌లు, రోడ్లు నిర్మాణం లేక పోవడాన్ని గుర్తించి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ స్థంభాలను, విద్యుత్ లైన్లను మార్చాలని సూచించారు. దూదేకుల పాలెం వద్ద మురుగు లేకుండా పరిష్కరించాలని కమిషనర్ వెంకటకృష్ణయ్యకు సూచించారు. బృందావననగర్, మౌలానానగర్‌లలో ఇళ్ల స్థలాల సమస్యను పలువురు ప్రస్తావించారు. మౌలానగర్‌లో వృద్ధురాలు కట్టెలపొయ్యితో వంట చేసుకోవటాన్ని గమనించి తక్షణమే దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కలవకూరు రోడ్డులో ఇళ్ళు కాలిపోయిన ఎస్టీలతో మాట్లాడి ఇళ్ళస్థలం, ఇళ్ళు మంజూరు చేయాలని తహశీల్దార్ ప్రభాకర్‌రావుకు సూచించారు. ఎమ్మెల్యే వెంట నగర పంచాయతీ కమిషనర్ వెంకటకృష్ణయ్య తహశీల్దారు ప్రభాకర్‌రావు, ట్రాన్స్‌కో డీఈ వరబ్రహ్మం, ఏడీఏ సురేంద్రబాబు, ఏఈ సత్యనారాయణ, హౌసింగ్ డీఈ శ్రీహరగోపాల్, ఏఈ రెడ్డి పాపి నాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవికుమార్, పీఆర్‌ఏఈ హనుమంతరావు,ఏపీవో రాఘవరాజు,ఏఎంసీ ఛైర్మన్ పులికం కోటిరెడ్డి, పీడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ సందిరెడ్డి రమేష్, సందిరెడ్డి శ్రీనివాసరావు, కరి పరమేష్, చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, నర్రా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

******

# ఇంతకీ వైయస్ ఎవరి ఆస్తి?



నిండుకొలువులో మాయా ద్యూతంలో పాండవులందరూ ఓడిపోయిన తరువాత పాండవపత్ని ద్రౌపదిని సభకు ఈడ్చుకురమ్మని భటుడిని పంపుతాడు దుర్యోధనుడు. ఆ సమయంలో ద్రౌపది ఏకవస్త్రగా ఉన్నది. భటుడు వచ్చిన విషయం చెప్పగనే జరిగిన విషయం గ్రహించిన ద్రౌపది భటుడితో "నేనిపుడు ఏకవస్త్రను. నలుగురి మధ్యకు రావడానికి వీలులేదు. ముందుగా ఈ సందేహాన్ని తీర్చుకునిరా. ధర్మజుడు తానోడినన్నోడెనా? నన్నోడి తానోడెనా? సభలో ఈ ప్రశ్నకు సమాధానం తెలుసుకుని రమ్మ" అని కోరింది. విద్యాగంధం లేని భటుడికి ఆ ప్రశ్న అర్థం కాలేదు. మౌనంగా వెనుదిరిగి "ద్రౌపది వారు ఈ ప్రశ్నకు జవాబు తెలుసుకుని రమ్మని నన్ను ఆదేశించారు" అని సభకు విన్నవించాడు. భీష్ముడు, ద్రోణుడు, కృపుడు, విదురుడు లాంటి మహామేధావులెవరికీ ఆ ధర్మ సందేహం అర్థం కాలేదు. అర్థమైనా బహిరంగంగా చెప్పడానికి నోరు రాలేదు. 'కరవమంటే కప్పకు కోపం... విడవమంటే పాముకు కోపం' లాంటి సంకట స్థితిలో పడ్డారు ముదివగ్గులందరూ.

వై.యస్.రాజశేఖరరెడ్డి అనబడే ఫ్యాక్షనిస్టు ముద్రపడిన నాయకుడు కాంగ్రెస్ పార్టీలో దాదాపు రెండు దశాబ్దాల పాటు – సీనియర్ నాయకులైన చెన్నారెడ్డి, విజయభాస్కరరెడ్డి, జనార్ధన రెడ్డి, పీవీ నరసింహారావు లాంటి అనేకమంది పన్నిన కుతంత్రాల కారణంగా ఏ పదవీ దక్కకుండా అణచి వెయ్యబడినా – రెండు సార్లు పీసీసీ అధ్యక్షుడిగా చేసిన కాలంలో – రెండుసార్లూ పార్టీని అధికారంలోకి తేలేకపోయినా, ఆ తరువాత అనంత పాదయాత్రం ద్వారా అనూహ్యంగా ఆకాశమంత ఎదిగి – పది సంవత్సరాల వ్యవధి తరువాత కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చాడు. అంతేకాకుండా గతమూడు దశాబ్దాల చరిత్రలో ఏనాడూ జరగని విధంగా పార్టీని రెండోసారి అధికారంలోకి తెచ్చాడు. కాంగ్రెస్ పార్టీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత – ఈ రకమైన సంభవం యొక్క ఖ్యాతి రాజశేఖరరెడ్డి దా లేక కాంగ్రెస్ పార్టీదా అనే

చర్చ జరగలేదు. సోనియాగాంధీ సమర్థత వల్లనే కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి వచ్చిందని ఏ నాయకుడూ బహిరంగంగా ప్రకటించలేకపోయాడు. అలాగని రాజశేఖరరెడ్డి మూలంగానే పునరధికారం దక్కిందని కూడా ఎవరూ ప్రకటించలేకపోయారు. అందరూ మౌనం దాల్చారు.

వైయస్ హఠాన్మరణం – కాంగ్రెస్ పార్టీ నుంచి వైయస్ జగన్ నిష్క్రమణం సంవత్సర కాలంలో జరిగిపోయాయి. కారణాలు ఏమైనా కానీ... సోనియా గాంధీ, జగన్ బద్ధశత్రువులైపోయారు. జగన్‌కున్న పలుకుబడిని పార్టీకి ఉపయోగించుకోవాలని సోనియా భావించలేదు. గాంధీ కుటుంబాన్ని తప్ప మరొకరిని ప్రశంసించడం కాంగ్రెస్ సంస్కృతికి విరుద్ధం. వాళ్ళు పాలసీ అదైతే వారిష్టం. వైఎస్ సతీమణి విజయమ్మ, జగన్ తమ పదవులకు రాజీనామాలు చేశారు. ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. వైయస్ జీవించి ఉన్నప్పుడు అణచివేయబడ్డ కొందరు నాయకులు, దివాకరరెడ్డి, రవీంద్రారెడ్డి, తులసి రెడ్డి, వెంకటస్వామి, శంకర్రావులాంటివారు నోళ్ళు విప్పారు. మాటల తూటాలు పేలాయి. ఈ మాటల ఫలితంగా – ఈ కలియు రాష్ట్ర రాజకీయ మహాభారతంలో మరో ధర్మసందేహం తలెత్తింది.

వైయస్ వల్ల కాంగ్రెస్ పార్టీ రెండోసారి అధికారంలోకి వచ్చిందా? కాంగ్రెస్ వల్ల వైయస్‌కు మళ్ళీ అధికారం దక్కిందా?

పై ప్రశ్నలకు సమాధానం అందరికీ తెలుసు. కాంగ్రెస్... అనగా సోనియాగాంధీ దయ వలనే వైయస్ రెండోసారి ముఖ్యమంత్రి అయ్యారని సోనియా భక్తులు, వైయస్ కృషి వల్లనే రెండోసారి అధికారం దక్కిందని జగన్ భక్తులు వాదించుకుంటున్నారు. వైయస్ అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ కాంగ్రెస్‌వేనని కాంగ్రెస్ నాయకులు ప్రకటిస్తున్నారు. సోనియా గాంధీ అండదండలతోనే వైయస్ అనేక పథకాలను అమలు చేశారని వారి వాదన. అవి కాంగ్రెస్ పథకాలే అయితే మిగిలిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఎందుకు అమలు చెయ్యడం లేదని, వైయస్ మరణించిన తరువాత ఈ పథకాలు ఎందుకు ఆగిపోయాయని జగన్



వర్గం వారు ప్రశ్నిస్తున్నారు.

## ఎందులో సత్యముంది?

పథకాల సంగతి పక్కన పెడదాం. 2009 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఏమని వాగ్దానం చేసింది? రాబోయే అయిదు సంవత్సరాల వరకూ కరెంటు, నీరు, రవాణా చార్జీలను పెంచబోమని, రైతులకు తొమ్మిది గంటల కరెంటును ఇస్తామని వాగ్దానం చేసిందా లేదా? సోనియా గాంధీ దయతో, ఆశీస్సులతో ఐదున్నర సంవత్సరాల పాటు వైయస్ పార్టీ హామీలను అమలు చేస్తే వైయస్ మరణించి సంవత్సరంన్నర తిరగకముందే రవాణా చార్జీలను విద్యుత్ చార్జీలను అతిదారుణంగా ఎందుకు పెంచారు? హౌస్ టాక్సులను ఎందుకు పెంచారు? ఇవే పథకాలు రాష్ట్రంలో కాంగ్రెస్ రెండోసారి అధికారంలోకి తెచ్చాయని పిల్లాడిని అడిగినా చెబుతాడు. 2004 లో కాంగ్రెస్ అధికారంలోకి కారణం ప్రజలలో చంద్రబాబు మీద ఏర్పడినట్టి ఏహ్యాభావమే. అయితే రెండోసారి... అనగా 2009 లో మళ్ళీ అధికారం దక్కడానికి కారణం రాజశేఖరరెడ్డి మీద ఏర్పడిన విశ్వాసం మాత్రమే.

## రెండునాల్కల ధోరణి :

వైయస్ మరణించిన తరువాత – జగన్ సోనియాగాంధీకి విధేయుడిగా ఉన్నంతకాలం వైయస్‌ను, జగన్‌ను ఎవరూ ప్రశ్నించలేదు. వైయస్ పరిపాలనలో పెద్దఎత్తున అవినీతి జరిగిందని తండ్రిని అడ్డం పెట్టుకొని జగన్ కొన్ని వేలకోట్లు రూపాయలు అక్రమంగా ఆర్జించాడని నేడు గొంతులు చించుకుంటున్న వారంతా వైయస్ కాలంలో జరిగిన అక్రమాలకు సజీవ సాక్షులే. వైయస్ జీవించి ఉన్నప్పుడే జగన్ సాక్షి పత్రికను, టీవీని స్థాపించాడు. సిమెంటు, స్టీలు పరిశ్రమను ప్రారంభించాడు. వీటిలోకి పెట్టుబడులు ఎలా వచ్చాయని వీరంతా ఆనాడు ఎందుకు ప్రశ్నించలేదు? విచారణలు జరిపించమని ఎందుకు కోలేదు? వీరందరి దగ్గరా ఆధారాలు, సాక్ష్యాలు ఉంటే వాటిని న్యాయస్థానాలలో ఋజువు చెయ్యడానికి ఎందుకు ప్రయత్నించలేదు? గతంలో కాంగ్రెస్ పార్టీకి



చెందిన ద్రోణంరాజు సత్యనారాయణ నాటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావుపై వంద ఆరోపణల చిట్టా తయారు చేసి కోర్టుకు సమర్పించినప్పుడు – వాటిలో ఎనిమిది ఆరోపణలకు ఆధారాలున్నాయని కోర్టు ప్రకటించలేదా? అదేవిధంగా ఈ నాయకులు ఎందుకు చెయ్యడం లేదు?

వైయస్ అనేక భూసంబంధమైన అక్రమాలకు పాల్పడ్డారని మొదటిసారిగా ఆరోపించింది. డి.యల్. రవీంద్రారెడ్డి తనకు మంత్రి పదవి వస్తే వందరోజుల్లోగా విచారణ జరిపించి మొత్తం ప్రభుత్వం చేత స్వాధీనం చేయిస్తానని సవాలు చేసింది ఆయనే. జగన్ అక్రమార్జనకు సాక్ష్యాలున్నాయని చెప్పింది కూడా ఆయనే. డి.యల్. అధికారం చేపట్టి పదిహేను మాసాలు దాటినా ఇంకా ఆరోపణలు చేసే స్థాయిలోనే ఉన్నాడు తప్ప ఋజువు చేసే దిశగా ఒక్క అడుగూ పడలేదు. జగన్ సంపాదన లక్ష కోట్లపై మాటేనని వీరి వాదన. దాన్ని ఋజువు చేసి రాష్ట్ర ఖజానాకు రవీంద్రారెడ్డి లక్ష కోట్లను జమ చేస్తాడని రాష్ట్ర ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నా వారి కోరిక నెరవేరడం లేదు.

నాటి కౌరవసభలో ద్రౌపది లేవనెత్తిన ధర్మసందేహం నేడు మళ్ళీ మరో విధంగా తలెత్తింది.

వైయస్ వల్ల కాంగ్రెస్ ఇమేజ్ పెరిగిందా లేక కాంగ్రెస్ వల్ల వైయస్ ఇమేజ్ పెరిగిందా?

ఒక ఉదాహరణ చెప్పుకుందాం. ఏదైనా మందులో, కార్లో, సబ్బులో, చెప్పులో తయారు చేసే పారిశ్రామిక సంస్థ ఉంది అనుకుందాం. ఆ సంస్థ నూట పాతిక సంవత్సరాల చరిత్ర కలది.

చిత్రాతి చిత్రమేంటంటే – ఒక వంక వైయస్ మహా అవినీతి పరుడని నిందిస్తూ – మరో వంక వైయస్ కాంగ్రెస్ ఆస్తి అని కాంగ్రెస్ నాయకులు చెప్పుకోవడం. వైయస్ అవినీతి పరుడని మంత్రిగారు వక్కాణిస్తుంటే – వైయస్ తమ ఆస్తి అని ముఖ్యమంత్రి గారు చెప్పడం ఎంత విడ్డూరంగా ఉంది. అటువంటి అవినీతి పరుడు పార్టీ పాలిటి ఆస్తి ఎలా అవుతాడు? అంటే వైయస్ అవినీతిలో పార్టీకి కూడా వాటా లభించిందా? నిన్న గాక మొన్న వైయస్ కాలంలో అవినీతి జరిగిందని చెప్పి సభా సంఘాన్ని నియమించి – మళ్ళీ అతడు తమ ఆస్థి అని చెప్పుకోవడమేంటి? ఇదే సూత్రాన్ని నట్వర్‌సింగ్ విషయంలో కాంగ్రెస్ పార్టీ దేనికి పాటించలేదు? నట్వర్ సింగ్ పార్టీ నుంచి వెళ్ళిపోయిన తరువాత అతడు తమ ఆస్తి అని కాంగ్రెస్ పార్టీ చెప్పుకుందా? దేశానికి ఐదు సంవత్సరాలు ప్రధానమంత్రిగా పనిచేసి విప్లవాత్మక సంస్కరణలను అమలు చేసిన పీవీ నరసింహారావును తమ ఆస్తిగా కాంగ్రెస్ పార్టీ దేనికి ప్రకటించుకోలేదు? బ్రహ్మానందరెడ్డి, జలగం వెంగళరావు, చెన్నారెడ్డి, నీలం సంజీవరెడ్డి లాంటి మహానేతలను తమ ఆస్తులుగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించుకుందా? ఎన్నికల ప్రచారంలో ఎప్పుడైనా వారి పేర్లు వాడుకుందా? పైన ఉదహరించిన నేతలలో ఒక్క చెన్నారెడ్డి తప్ప మిగిలిన వారంతా అవినీతి మచ్చ అంటని మహానాయకులు. వారితో పోలిస్తే వైయస్ అనుభవమెంత? పైగా వైయస్ మహా అవినీతిపరుడై రాష్ట్ర సంపదనంతా కొడుక్కుదోచిపెట్టాడాయె! అటువంటి వాడిని పార్టీ నుంచి బహిష్కరించాలి తప్ప ఆస్తిగా కలుపుకుంటామంటే ఎలా? వైయస్ పట్ల తమ అభిప్రాయమేంటో కచ్చితంగా ప్రకటించవలసిన అవసరం కాంగ్రెస్ పార్టీకుంది. లేకపోతే... ప్రజలే ఆ పని చేస్తారు.

కంపెనీ అమ్మకాలు క్రమక్రమంగా పడిపోతున్నాయి. ఈ విధంగా మరికొన్నాళ్ళు జరిగితే లాకౌట్ ప్రకటించి కంపెనీ మూసెయ్యకతప్పదు. ఆ సమయంలో కంపెనీకి ఒక క్రొత్త సి.ఇ.వొ. వచ్చాడు. ఏం చేస్తే కంపెనీకి అమ్మకాలు పెరగుతాయో ఆలోచించి తన మేధస్సుకు పదునుపెట్టి కొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టాడు. కంపెనీ ఉత్పత్తుల మీద డిస్కౌంట్లే ప్రకటించాడో, ప్రజల ఇంటి గుమ్మం వద్దకే వస్తువుల్ని తీసుకెళ్ళి అమ్మాడో, ముందు వస్తువుల్ని తీసుకొని ఆ తరువాత నచ్చితేనే డబ్బులిమ్మన్నాడో.. ఏం చేస్తేనేం.. ఐదు సంవత్సరాలలో కంపెనీని ఊహించని లాభాలబాట పట్టించాడు. ఆ కంపెనీకి శాశ్వత కస్టమర్లను తయారు చేశాడు. ఆయన కృషిని కంపెనీ యాజమాన్యం గుర్తించి అతని జీతభత్యాలు భారీగా పెంచారు.

పై ఉదంతం చదివిన తరువాత విశ్లేషణ చెయ్యండి. కంపెనీ వల్ల సీ.ఇ.వొ. బాగుపడ్డాడా సి.ఇ.ఒ. వలన కంపెనీ వృద్ధి చెందిందా?

సమాధానం దొరికింది :

పై సందేహానికి నిన్ననే సమాధానం లభించింది. దాదాపు సంవత్సరకాలంగా రెండు దినపత్రికలు, వాటికి చెందిన టీవీ ఛానెల్స్ జగన్, రాజశేఖర్ రెడ్డిల అవినీతి మీద పుంఖానుపుంఖానులుగా వార్తాకథనాలు ప్రసారం చేస్తున్నాయి. రాజశేఖరెడ్డి తన ఐదు సంవత్సరాల కాలంలో పరిపాలనను పక్కనబెట్టి రాత్రింబవళ్ళు దోచుకుతినడమే పనిగా పెట్టుకున్నాడని వార్తలు ప్రచురిస్తున్నాయి. అధికార పక్షంలోని కొంతమంది నాయకులు, నిన్నటి దాకా వైయస్ రాజశేఖరరెడ్డి తమ ఆస్తి అని ప్రకటించిన నాయకులు. ప్రతి పక్షనేతతో కుమ్మక్కై వైయస్‌ను దోపిడీదారుగా చిత్రిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగన్ రెడ్డిని జైలుకు పంపించాలని తహతహలాడిపోతూ – దొంగను ఓడించమని మొత్తుకుంటూ కోవూరులో ప్రచారం చేశారు. చిరంజీవిని తెచ్చి ప్రచారం చేయించారు. ఎంతమంది ప్రచారం చేసినా కాంగ్రెస్ పార్టీ మూడో స్థానంలోకి దిగజారిపోయింది. లక్షమంది చిరంజీవులు కూడా జగన్, వైయస్.ల చరిష్మా ముందు




తీసికట్టేనని కోవూరు ఉప ఎన్నిక నిరూపించింది. రాజశేఖర్ రెడ్డి లేని కాంగ్రెస్ జీరో అని ఋజువు చేశారు కోవూరు ఓటర్లు. రేపు జరగబోయే 18 ఉప ఎన్నికల తీరు ఇంతకు భిన్నంగా ఉండదు.

ఇప్పుడు చెప్పండి! వైయస్ ఎవరి ఆస్తి?


**ఇలపావులూరి మురళీమోహనరావు,**

సెల్ : 81433 18849.

# సహజనటి కన్నాంబ




**తెలుగు సినిమా ప్రారంభమైన తొలినాళ్ళ నుంచీ దాదాపు మూడు దశాబ్దాల పాటు మూడు తరాల ప్రేక్షకుల్ని తన నటనా చాతుర్యంతో అలరించి, తెలుగు సినీ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పదిలపరుచుకున్న కన్నాంబ.**

**కన్నాంబ పూర్తి పేరు పసుపులేటి కన్నాంబ. 1912 సెప్టెంబరు 20న కడపలో జన్మించింది. 1964 మే 7వ తేదీన మద్రాసులో మరణించింది. ఆ కాలంలో 'గ్లిజరిన్ లేకుండా కన్నీళ్ళు కార్చగల మహానటి' అని కన్నాంబ గురించి ప్రత్యేకంగా చెప్పుకునే వారు. దుఃఖ సన్నివేశాల్లో తన సహజనటనతో ప్రేక్షకుల్ని కన్నీళ్ళ పర్యంతం చెయ్యడం కన్నాంబకే సాధ్యమైంది ఆ రోజుల్లో.**

జన్మించింది కడపలో నైనా కన్నాంబ రంగస్థమెక్కింది ఏలూరులో. 'హరిశ్చంద్ర', 'కనకతార', 'రంగూన్ రౌడి', 'సావిత్రి', 'ప్రహ్లాద', 'కృష్ణలీల' మొదలైన అనేక రంగస్థల నాటకాలతో ఆంధ్రదేశంలో సంచలనం రేకెత్తించింది. ఏ పాత్ర పోషించినా కరుణ, రౌద్ర రసాలకి ఆమె అత్యధిక ప్రాధాన్యత నిచ్చింది. కన్నాంబ నాటకాల్లో వేషాలు వేసే రోజుల్లో కడారు భగవానుల నాగభూషణం (కె.బి. నాగభూషణం) ఆ నాటకాలకి ప్రయోక్తగా ఉండేవారు. తదుపరి ఇద్దరూ భార్యాభర్తలయ్యారు. నాగభూషణం గారికి వేరే భార్యా, పిల్లలూ ఉన్నారు. ఇద్దరూ కలసి 'శ్రీ రాజరాజేశ్వరి నాట్యమండలి' అనే సంస్థని ప్రారంభించి సొంతంగా నాటకాలు ప్రదర్శించేవారు. తరువాతి కాలంలో అదే బానర్‌తో సినీ నిర్మాణ సంస్థని కూడ స్థాపించారు.

కన్నాంబ నటించిన మొదటి సినిమా 'హరిశ్చంద్ర' 1935లో విడుదలైంది. దీనికి దర్శకత్వం వహించింది పి. పుల్లయ్య. ఆయనకీ అదే మొదటి సినిమా. ఈ సినిమాని కొల్హాపూర్‌లో తీశారు. ఇందులో నటించడానికి అప్పటికే రంగస్థలమ్మీద పేరు తెచ్చుకున్న కన్నాంబ గారిని బుక్ చేసుకునేందుకు వెళ్ళినప్పుడు, ఆ నాటకాల ట్రూప్ మేనేజర్ కన్నాంబతో బాటు మరో 22 మందిని కూడా తీసుకుంటేనే గానీ కుదరదన్నారు. కన్నాంబ కోసమని మరో 22 మందికి కూడా వేషలిచ్చారు. 'హరిశ్చంద్ర' సినిమాలో...!

30 సంవత్సరాల సినీ జీవితంలో తెలుగు, తమిళ, హిందీ భాషలో దాదాపు వంద పైగా సినిమాల్లో నటించింది కన్నాంబ. సుమారు పాతిక పైగా చిత్రాలని సొంత బేనర్‌లో నిర్మించారు. 1941లో సొంత బేనర్ మీద మొదటిసారిగా 'తల్లిప్రేమ' అనే చిత్రాన్ని నిర్మించారు కన్నాంబ, నాగభూషణం. దీనికి దర్శకుడు జ్యోతిష్ చంద్ర. మాటల రచయిత కొవ్వలి (వేయి నవలల తెలుగు రచయిత). తమ రెండో సినిమా 'తులసి' నుంచీ నాగభూషణం గారే దర్శకత్వం చేయడం మొదలుపెట్టారు. శ్రీ రాజరాజేశ్వరి బేనర్ అంటే అందరికీ ఖచ్చితంగ అనకున్న సమయానికి పారితోషికాలు ఇచ్చే సంస్థ అని అందరూ మెచ్చుకునేవారు. తరువాత దశాబ్దంలో సినీరంగంలో కాలు పెట్టిన ఎన్టీఆర్, అక్కినేని, ఎస్.వి. రంగారావు మొదలైన వారు కన్నాంబ సొంత చిత్రాల్లో నటించి నటనలో కొన్ని మెట్లు పైకి వెళ్ళారు.

ప్రముఖ రచయిత ఆరుద్రగారు తన చిన్నతనంలో కన్నాంబ నటించిన 'చండిక' అన్న సినిమా చూసి **కత్తిపట్టిన కన్నాంబేక్షన్ కన్నాం..కన్నాం.**



1938 ప్రాంతాల్లో రోహిణీ వారి 'గృహలక్ష్మి' షూటింగ్ లో ఒక సన్నివేశంలో 'దేవుడు లేడూ! సత్యం జయించదూ...!' అంటూ పిచ్చి దాని వేషంలో కన్నాంబ మద్రాసులోని చైనా బజార్ మధ్యగా పరుగెట్టింది. ఆమె నిజంగా పిచ్చిదేననుకుని ఏ బస్సు కిందపడుతుందో నని ఆమెని పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్ళారు. తర్వాత ప్రొడక్షన్ వాళ్ళు వెళ్ళి కన్నాంబ గారు సినిమా నటి అనీ, ఆ దృశ్యం షూటింగ్‌లో భాగమనీ చెప్పి ఆమెని విడిపించుకుని వచ్చారు. అదీ కన్నాంబ సహజనటనకి ఒక చిన్న ఉదాహరణ.!

**సుత్తిదెబ్బల కన్నాంబ డైలాగ్ విన్నాం..విన్నాం..**

అని ఒక గేయం వ్రాశారు. అప్పటికి ఆయన వయస్సు 12 సంవత్సరాలు..!

1964లో కన్నాంబ పోయాక నాగభూషణం గారు ఒంటరి వాడైపోయాడు. మానసికంగా, భౌతికంగా కృంగిపోయారు. ఐనా ఎం.జి.రామచంద్రన్‌తో ఒక తమిళ సినిమా తీద్దామనుకున్నాడు. కానీ పూర్తి కాలేదు. అప్పులు పాలై అంతవరకూ సంపాదించినదంతా తుడిచిపెట్టుకుపోయింది. చివరి రోజుల్లో పాండి బజార్‌లో కాలినడకన వెళ్ళేవారు. చూసిన వాళ్ళు కళ్ళనీళ్ళు పెట్టుకునేవాళ్ళు. అక్కినేని మరికొంతమంది కలిసి కొంత మూలధనాన్ని ఆయన పేర బ్యాంకులో వేసి, దాని మీద వచ్చే వడ్డీతో ఆయన బతికేలా ఏర్పాటు చేశారు. గాలీ, వెలుతురూ సరిగా లేని గదిలో, ఒక చిన్న ట్రంకు పెట్టెతో, కన్నాంబ ఫోటోలతో, జ్ఞాపకాలతో తన చివరి రోజులని అతి దీనంగా గడిపిన కడారు నాగభూషణంగారు 1976లో మరణించారు. దానితో తెలుగు సినీ చరిత్రలో ఆ జంట కథ ముగిసింది.!

కన్నాంబ, నాగభూషణం గార్లకి పిల్లలు లేరు. ఒకమ్మాయిని దత్తత చేసుకుని పెంచుకున్నారు. ఆమెకి ప్రముఖ దర్శకుడు సి.పుల్లయ్య గారి అబ్బాయి సి.ఎస్.రావు కి ఇచ్చి 1958లో పెళ్ళి చేశారు. ఐతే సి.ఎస్. రావుగారు 1963లో సినీ నర్తకి రాజసులోచనని రెండో పెళ్ళి చేసుకున్నారు. కన్నాంబ చనిపోయేప్పుడు వ్రాసిన విల్లులో తన ఆస్థి అంతా తన పెంపుడు కూతురికే దక్కేట్లు వ్రాశారనీ, నాగభూషణం గారికి ఏమీ ఇవ్వలేదని ఒకవాదుక ఉంది. అందువల్ల కూడా నాగభూషణం గారు కృంగిపోయి ఉంటారని కొందరంటారు.

**కన్నాంబ మరణించినప్పుడు మద్రాసులోని తమిళ, తెలుగు చిత్రపరిశ్రమలు రెండూ చలించి పోయాయి. ఎం.జి.ఆర్. దగ్గర నుంచీ అందరూ శ్రద్ధాంజలి ఘటించారు. కన్నమ్మ పేట స్మశానంలో కన్నాంబ మృతదేశహాన్ని ఖననం చేశారు. ఐతే మరునాడు అక్కడికి వెళ్ళిన కొందరికి ఆమె సమాధి తవ్వేసి కనిపించింది. ఎవరో దొంగలు ఆమె శవానికి ఉన్న ఖరీదైన పట్టుచీర కోసం ఆ పని చేశారని అనుకున్నారు. లోకంలో అధమాధములు అప్పటికీ ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నారు.**



# సినిమా కబుర్లు

## లక్షాడెబ్భైవేల పెట్టుబడి రెండు కోట్ల ఆదాయం

తెలుగు చలనచిత్ర రంగంలో ఒక చెరిగిపోని అధ్యాయాన్ని సృష్టించిన 'శంకరాభరణం' సినిమాని మళయాళంలో డబ్బింగ్ చేసి రిలీజ్ చేశారు ఆ రోజుల్లోనే. డబ్బింగ్ రైట్స్‌కి లక్షా డెబ్భైఐదు వేల రూపాయలు చెల్లించాడా డిస్ట్రిబ్యూటర్. ఎర్నాకులంలో రెండేళ్ళు ఆడింది సినిమా. ఇంకో విశేషమేమిటంటే పాటల్ని తెలుగులోనే ఉంచి, కేవలం సంభాషణల్ని మాత్రమే మళయాళంలోకి మార్చారు. ఇంకో విశేషమేమిటంటే లక్షా డెబ్భై ఐదువేల రూపాయల పెట్టుబడి పెట్టిన ఆ డిస్ట్రిబ్యూటర్‌కి వచ్చిన లాభం ఎంతో ఊహించగలరా? అక్షరాలా రెండుకోట్ల రూపాయలు (అదీ పాతిక సంవత్సరాల క్రిందట). కలలోనైనా ఊహించని ఈ సంపాదనని చూసి ఆనందంతో ఉక్కిరిబిక్కిరైన డిస్ట్రిబ్యూటర్ గుండెపోటుతో మరణించాడు..!




## తొలితరం సినీ హాస్యనటుడు శివరావు

తెలుగు సినిమారంగంలో మూకీ యుగం ప్రారంభమైన కొత్తలో ప్రవేశించి దాదాపు రెండు దశాబ్దాలపాటు తెలుగు వారిని నవ్వుల జల్లుల్లో ముంచెత్తిన కస్తూరి శివరావు గురించి ఈ తరం ప్రేక్షకులకి అంతగా తెలీకపోవచ్చు. తొలితరం తెలుగు సినిమాల్లో ఆయన ఒక ఉప్పెన. ఒక ప్రభంజనం. హాస్యానికి అచ్చమైన చిరునామాగా మిగిలిపోయారు. ఆయన సినిమాల్లో వేషాలు వెయ్యడానికి ముందు టూరింగ్ టాకీసుల్లో మూకీ చిత్రాలకి నేపథ్య వ్యాఖ్యానాన్ని అందించేవారు. 1939లో విడుదలైన 'వరవిక్రయం' నటుడిగా ఆయనకి తొలిచిత్రం (ప్రఖ్యాత నటీమణి భానుమతి గారికి కూడా అదే తొలిచిత్రం). ఆ తరువాత నటించిన సినిమాలతో కొంతకాలం హీరోలకంటే ఎక్కువ ఖ్యాతిని సంపాదించుకున్నారు శివరావు. ఆయన కెరీర్ ఉచ్ఛ స్థితిలో ఉన్నప్పుడు మూడు, నాలుగు కార్లు మెయిన్‌టెయిన్ చేసేవారు. అందులో ఒకటి బ్యాక్ కారు (అప్పట్లో మద్రాసులో చాలా తక్కువమంది వద్ద బ్యాక్ కారు ఉండేది). తారాపథం నుంచి రాలిపడిపోయాక చివరి దశలో పాండీ బజారులో డొక్కు సైకిల్ తొక్కుకుంటూ తిరిగారు. చనిపోయినప్పుడు ఆయన శవాన్ని ఒక అద్దెకారు డిక్కీలో తరలించారు. సినీరంగంలోని చీకట్లకి ఆ రోజుల్లోనే నిర్వచనమిచ్చిన శివరావు హాస్యనటుడిగా మాత్రం చిరంజీవిగా మిగిలిపోయారు.





## యల్.ఆర్. ఈశ్వరి

తెలుగు శ్రోతల్ని తన మత్తు కంఠంతో ఎన్నో సంవత్సరాలు గమ్మత్తుగా చిత్తుచేసిన ఎల్లారీశ్వరి గారు తెలుగు అమ్మాయి అనుకుంటారు చాలామంది. ఆమె అసలు పేరు 'లూర్దు రాజేశ్వరి', రోమన్ కాథలిక్ కుటుంబానికి చెందిన తమిళ అమ్మాయి. పెద్దవాళ్ళు పెట్టిన పేరు లూర్ద్ మేరీ. వాళ్ళ అమ్మమ్మ వైపు వాళ్ళుమ మేరి అని పిలిస్తే నానమ్మ వైపు వాళ్ళు హిందూ దేవతలని పూజిస్తూ ఆమెని రాజేశ్వరి అని పిలిచేవాళ్ళు. సినిమాల్లోకి వచ్చినప్పుడు ఏ.పి. నాగరాజన్ గారు ఆమె పేరుని ఎల్.ఆర్. ఈశ్వరి గా స్థిరపరిచారు.

# రెండు జెడల జయప్రద



చిత్రరంగంలో పరిచయాలు గమ్మత్తుగా ఉంటాయి. బాలసుబ్రహ్మణ్యం గారు గాయకుడిగా పేరు తెచ్చుకుంటున్న కొత్తలో ఒకసారి రాజమండ్రిలో శ్రీరామనవమి ఉత్సవాలకి పాడడానికి వెళ్ళారు. రైల్వేస్టేషన్ దగ్గరకి ఒక అబ్బాయి, అతని చెల్లెలు కలిసి వచ్చి బాలు గారి మెడలో దండవేసి తాము రాజమండ్రిలో బాలు గారి అభిమాన సంఘం స్థాపించామని చెప్పారు. బాలు గారు ఇంత చిన్నవయసులో ఇలాంటి అభిమాన సంఘాలు వగైరాలు వద్దు చక్కగా చదువుకో అని చెప్పారు. ఆ కుర్రాడు, అతని రెండు జెళ్ళ చెల్లెలు మర్నాడు వచ్చి బాలు గారిని తమ ఇంటికి రమ్మని బతిమాలి తీసుకెళ్ళారు. కొన్నాళ్ళకి ఆ రెండు జెడల చెల్లెలు తెలుగు చిత్ర రంగాన్ని ఏలే బ్యూటీ క్వీన్ అవుతుందని బాలు గారు ఊహించలేదు. ఆమే జయప్రద! ఆమె బ్రదర్ రాజబాబు.



## వస్తాను...కానీ కారు పంపించండి

అలనాటి ప్రముఖ సినీ రచయిత మల్లాది రామకృష్ణ శాస్త్రి గారు ప్రాక్టికల్ జోక్స్ వేయడంలో మహాదిట్ట. మద్రాసులో ఆయన ఉండే ఇంటికి ఎదురుగానే 'రాజనందిని' సినిమా తీసిన జలరూహ ప్రొడక్షన్ ఆఫీసు ఉండేది. సినిమా కథా చర్చలకోసం దర్శకుడు వేదాంతం రాఘవయ్య గారితో డిస్కషన్‌కి రమ్మని పిలుపు వచ్చింది. "వస్తాను.. కానీ కారు పంపించండి..' అన్నారాయన. వచ్చినతను ఆశ్చర్యపోయాడు..ఎదురుగుండా ఉన్న ఇంటికి కారు ఎందుకా అని.

"మర్యాద బాబూ.. నేను నడుచుకుంటూ వస్తే మిగతా వాళ్ళు నన్ను చూసి ఫేమస్ రైటర్‌కూడా నడుచుకుంటూ వెళుతున్నాడు అంటారు. అంచేత కారు తెచ్చి వీధిలో మధ్యన పెట్టండి" అన్నారాయన.

ప్రొడక్షన్ అతను అలానే చేశాడు. శాస్త్రి గారు ఇటువైపు నుంచీ తలుపు తెరుచుకుని కారులో ఎక్కి అవతలవైపు తలుపు తీసుకొని బయటికి దిగి ఆఫీసులోకి వెళ్ళిపోయి అందరినీ నవ్వించారు. ..

అదీ ఆయన చమత్కారం..!



# టెర్రరిజంపై ఉక్కుపాదం

## భద్రతపై ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రధాని మన్మోహన్‌సింగ్

జాతీయం

**దేశంలో అంతర్గతంగాను, సరిహద్దు ప్రాంతాలలోను ఎదురవుతున్న తీవ్రవాద, ఉగ్రవాద కార్యకలాపాలను సమర్ధవంతంగా తిప్పికొట్టడానికి కేంద్రం రాష్ట్రాలతో కలిసి సమన్వయంగా, సంయుక్తంగా తగిన చర్యలు చేపడుతుందని ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ వెల్లడించారు. జాతీయ ఉగ్రవాద నిరోధక కేంద్రం (ఎన్‌సిటిసి) ఏర్పాటు ప్రతిపాదన పట్ల కొన్ని రాష్ట్రాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్త ంచేసిన నేపథ్యంలో ప్రధాని పై ప్రకటనచేశారు.**




ఇక్కడ అంతర్గత భద్రతపై ముఖ్యమంత్రుల సమావేశాన్ని ప్రధాని ప్రారంభిస్తూ, తీవ్రవాద చర్యలను ఎదుర్కొవడానికి రాష్ట్రాలపై పెద్ద భారం పడకుండా కేంద్రం చర్యలు తీసుకుంటుందని అన్నారు. టెర్రరిస్ట కార్యకలాపాలను ఎదుర్కోవడానికి కేంద్రం రాష్ట్రాలతో కలిసి సంస్థాగత యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన వెల్లడించారు. అయితే ఎన్‌సిటిసి ఏర్పాటు ప్రతిపాదనకు స్పష్టి చెపుతున్నట్లు మాత్రం ప్రధాని వెల్లడించలేదు. ఎన్‌సిటిసి గురించి మే5 తేదీన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కొందరు ముఖ్యమంత్రులు చేసిన సూచనను మాత్రం ప్రధాని అంగీకరించారు. ఎన్‌సిటిసి ఏర్పాటు వల్ల సమాఖ్య వ్యవస్థకు దెబ్బతగులుతుందని, రాష్ట్రాల అధికారాల్లోకి కేంద్రం చొరబడినట్లు కాగలదని కాంగ్రెసేతర ముఖ్యమంత్రులతో పాటు మిత్రపక్షం తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ దాన్ని వ్యతిరేకించిన విషయం విదితమే. టెర్రరిజంతో పాటుగా దేశంలో వామపక్ష తీవ్రవాదం, మత ఛాందసవాదం, జాతి వైషమ్యాలు ప్రబలుతున్నాయని ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్గత భద్రతకు దేశంలో నుంచి గాని బయట నుంచి గాని ఏర్పడే ముప్పును సంయుక్తంగా, సమన్వయంతో తిప్పికొట్టే చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి నిరంతరం నిఘా అవసరమని కూడా ప్రధాని చెప్పారు. అంతర్గత భద్రతకు ఏర్పడే ముప్పును పసిగట్టి దాన్ని తిప్పికొట్టడానికి సున్నితమైన చర్యలతోపాటు అవసరమైనప్పుడు గట్టి చర్యలు కూడా తీసుకోవాలని ఆయన కోరారు. ఉపఖండంలో అలజడి, అస్థిరత్వం నెలకొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో టెర్రరిజంను ఎదుర్కోవడానికి మనం ఎల్లవేళలా సర్వసన్నద్ధంగా ఉండాలని, ఈ విషయంలో ఏమరుపాటుకు తావు లేకుండా ఉండాలని ప్రధాని ఉద్ఘాటించారు. మన సరిహద్దుల్లో టెర్రరిస్టు గ్రూపులు నెట్‌వర్క్‌ను పెంచుకుని చాలా చురుకుగా వ్యవహరిస్తున్నాయని ప్రధాని చెబుతూ మనం కూడా సర్వసన్నధంగా ఉన్నామని చెప్పారు. అంతర్గత భద్రత విషయానికొస్తే గత సంవత్సరం ఫిబ్రవరి నుంచి పరిస్థితి సంతృప్తిగానే ఉన్నదని ప్రధాని చెప్పారు. అయినా కూడా ఇంకా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. అంతర్గత భద్రతకు ముప్పు పొంచి ఉంటూనే ఉంటుందని, దాన్ని ఎదుర్కోవడానికి సమన్వయంతో కూడిన సంయుక్త చర్యలు అవసరం అని ప్రధాని చెప్పారు. అంతర్గత భద్రత విషయంలో కేంద్ర రాష్ట్రాలు చేయి చేయి కలిపి సంయమనంతో పని చేయాలని ప్రధాని చెప్పారు. జమ్మూ-కాశ్మీర్‌లో శాంతి-భద్రతల విషయంలో మంచి పురోగతి ఉన్నందున ఇప్పుడు పర్యాటకుల సంఖ్య పెరిగిందని

ఆయన చెప్పారు. అక్కడ పంచాయతీ ఎన్నికలు కూడా చాలా ప్రశాంతంగా జరిగాయని ప్రధాని చెపుతూ, ప్రజలు హింస, ఉగ్రవాదం నీడన భయంతో బతుకు వెళ్లదీయరాదనే సంకల్పంతో ఉన్నారనే దానికి ఇది తార్కాణమని అన్నారు. వామపక్ష తీవ్రవాద కార్యకలాపాలు 2010తో పోల్చుకుంటే 2011లో కొంతమేరకు తగ్గాయని ప్రధాని వెల్లడించారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో భద్రతా చర్యలతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేయవల్సిన అవసరం ఉన్నదని ప్రధాని నొక్కి చెప్పారు. నక్సల్స్ ప్రవచిస్తున్న 'ప్రజాయుద్ధం' ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నదని, రైల్వేలు, రహదారులు సమాచార వ్యవస్థను విచ్ఛిన్నం చేయడం ద్వారా నక్సల్స్ ప్రజాజీవనానికి ఆటంకం కలిగిస్తున్నారని ప్రధాని చెప్పారు. నక్సల్స్ రాజకీయ నాయకులతో పాటు విదేశీయులను కూడా కిడ్నాప్ చేయడానికి వెనకాడటం లేదని, ఒడిషా సంఘటనలు ఆయన ఉదహరించారు. పటిష్టమైన నిఘాతో ఇలాంటి చర్యలు అరికట్టాలని ఆయన సూచించారు. 'నాట్ గ్రిడ్' ఏర్పాటు ఇందుకు కొంత దోహదపడుతుందని చెప్పారు. ఈశాన్య ప్రాంతాల్లో సంఘటనల పరంగా చూస్తే పరిస్థితి కొంత అదుపులో ఉన్నట్లు కనిపిస్తుందని అయినా జాతివైరంతో సాగుతున్న హింసాత్మక ఘటనలను ఇంకా పటిష్టంగా అరికట్టాలని ప్రధాని అన్నారు. ఈశాన్య రాష్ట్రాల పోలీసులు కేంద్ర బలగాలపైనే ఆధారపడకుండా శాంతి-భద్రతల పరిస్థితిని అదుపు చేయడానికి కృషి చేయాలని ప్రధాని సూచించారు.

**హైదరాబాద్ పై నిఘా నేత్రాలు**

రాష్ట్ర రాజధాని నగరంలో ఉద్రిక్తతలు తలెత్తే అవకాశాలున్న ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఇలా హైదరాబాద్‌లోని సమస్యాత్మక ప్రాంతాల్లో సమగ్ర నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా మత కల్లోలాలు, ఉగ్రవాద చర్యలకు అడ్డుకట్ట వేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. దేశ అంతర్గత భద్రతపై ఇక్కడి విజ్ఞాన్ భవన్‌లో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో సీఎం




కిరణ్ ప్రసంగించారు. హైదరాబాద్ పాతబస్తీలో కొద్దికాలంగా నెలకొన్న ఉద్రిక్తతలను దృష్టిలో పెట్టుకుని.. రాష్ట్ర ప్రభుత్వ చర్యల్ని ఆయన వివరించారు. ఉగ్రవాద దాడులు జరిగితే అత్యంత వేగంగా స్పందించేందుకు... హైదరాబాద్‌లోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో వేగంగా ప్రతిస్పందించే బృందాలను ఇటీవల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక, మావోయిస్టుల సమస్యను ఎదుర్కొనే విషయంలో రాష్ట్రం విజయం సాధించిందన్నారు. అజ్ఞాతంలోకి వెళ్లి దాడులకు పాల్పడుతున్న సాయుధ తీవ్రవాదుల సంఖ్యను 150కి తగ్గించగలగడమే ఇందుకు నిదర్శనమన్నారు. ఇటీవలి కాలంలో అగ్రశ్రేణి మావోయిస్టు నేతలు పలువుర్ని తమ సర్కారు నిర్బంధించిందని, గతంతో పోలిస్తే రాష్ట్రంలో నక్సలిజం గణనీయంగా తగ్గిందని సీఎం చెప్పారు. మావోయిస్టుల సమస్యను పూర్తిగా నిర్మూలించేందుకు అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న జిల్లాల్లో... శ్రీకాకుళం నుంచి అదిలాబాద్ వరకు కారిడార్ ఏర్పాటు అవసరమని చెప్పారు. ఈ రహదారి ఏర్పాటైతే... మావోయిస్టుల సమస్యను ఎదుర్కొనేందుకు వీలుగా భద్రతా దళాల తరలింపు మరింత సులువు అవుతుందని వివరించారు. ఈ కారిడార్ నిర్మాణం కోసం రు.2,400 కోట్ల నిధులను విడుదల చేయాలంటూ కేంద్రాన్ని కోరారు. అదే విధంగా ఆంధ్రా-ఒరిస్సా సరిహద్దుల్లో అవసరమైతే వేగంగా చర్యలు తీసుకునేందుకు వీలుగా బలగాల్ని తీసుకువెళ్లే హెలికాప్టర్‌ను విశాఖలో ఉంచేందుకు అనుమతించాలన్నారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో పలు సంక్షేమ కార్యక్రమాలను తాము అమలు చేస్తున్నామని, మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని, నిరుద్యోగ యువతకు తగిన శిక్షణలను ఇప్పిస్తున్నామని సీఎం వివరించారు. ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర పరిధిలోని 8 జిల్లాలకే నక్సలిజం ప్రస్తుతం పరిమితమైందని సీఎం అన్నారు. ఇక, ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు కూడా తాము గట్టి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంటలిజెన్స్ వ్యతిరేక సెల్స్, ప్రత్యేక బ్రాంచిల ఏర్పాటు, ఎన్ఎస్‌జి హబ్, ఆక్టోపస్ వంటి చర్యలు తీసుకున్నామన్నారు. కోస్తా తీర గస్తీని పెంచామని, ఆరు మెరైన్ పోలీసుస్టేషన్‌లను ఇప్పటికే మంజూరు చేశామని వివరించారు.

******

# భారత ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నానికి విదేశీ శక్తుల కుట్ర

- **కొల్లూరి సత్యనారాయణ**, సీనియర్ జర్నలిస్ట్, ఇంకొల్లు. ఫోన్ : 94920 32302

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు మూలాధారం మన తరతరాలుగా వస్తున్న కుటుంబ వ్యవస్థ. దానికి మూలం మన భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు. కాని గత కొన్ని సంవత్సరాలుగా దాన్ని విచ్ఛిన్నం చేయటానికి వివిధ దేశాలు, వివిధ సమాజాలు వివిధ వైవిధ్యమైన పద్ధతుల్లో తమ ప్రయత్నాలను కొనసాగిస్తూనే ఉన్నాయి. మన గత చరిత్రను పరిశీలిస్తే, అటువంటి ప్రయత్నాలన్నీ మన సంస్కృతీ సంప్రదాయాల ముందు తట్టుకోలేక గ్రీకులు, హూణులు తదితర దేశాలు కూడా తమ ఉనికిని కోల్పోయి, ప్రపంచ పటంలో కనుమరుగయ్యాయి. అంతేగాక మన సమాజంలో మమేకం అయ్యాయి. తత్ఫలితంగా మనం కాపాడుకుంటున్న మన సంస్కృతి సంప్రదాయాలే. అదే మన భారతీయ ఆత్మ. దీనిని అర్థం చేసుకున్న కొన్ని దేశాలు అమెరికా, చైనా వంటి కొన్ని దేశాలు, చరిత్ర నేర్పిన పాఠాలతో గ్లోబలైజేషన్, లిబరలైజేషన్ పేరుతో మన ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేయడానికి, మన కుటుంబ వ్యవస్థను నాశనం చేయడానికి తమదైన పాశ్చాత్య సంస్కృతినీ, నాగరికతను మనదేశంపై రుద్దటానికి రకరకాలుగా ప్రయత్నిస్తూ, సామదాన బేధోపాయాలను ప్రయోగిస్తూ పబ్బం గడుపుకొనే కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులను తమ కీలుబొమ్మలుగా వాడుకుంటున్నాయి.. అందులో భాగంగా 'వాల్ మార్ట్' వంటి విదేశీ కంపెనీల ప్రవేశం. తద్వారా కోట్లాది మంది దేశీయుల వ్యాపారుల నోట్లో మన్ను – అన్నమో రామచంద్రా అని ఆకలితో అలమటించే దౌర్భాగ్యపు స్థితి. విచిత్రమేమిటంటే, వ్యవసాయ రంగంలో, చిన్న పరిశ్రమల్లో ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం ఆసక్తి చూపడం లేదు. పైగా ఈ రంగాల్లో ఉపాధి పొందుతున్న వారి సంఖ్యను తగ్గించాలంటూ మన ప్రణాళికా




సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ మాంటెక్ సింగ్ అహ్లూవాలియా గత ఏడాది జూలై 28వ తేదీన ఢిల్లీలో ఓ ప్రకటన చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కోట్లాది మందికి ఉపాధినిచ్చే చిల్లర వ్యాపార రంగంలో విదేశీ కంపెనీలకు మన ప్రభుత్వం ఎందుకు అనుమతినిస్తున్నదో మన స్వార్థ రాజకీయ నాయకులకు మాత్రమే తెలియాలి. అందువల్ల సుమారు 17 కోట్ల చిన్న దుకాణదారులు పూర్తిగా ఉపాధి కోల్పోతున్నారు. గత ఏడాది జూలై ఆరవ తేదీన వాణిజ్య మంత్రిత్వ శాఖ, దేశీయ పారిశ్రామిక ప్రోత్సాహక విధానంపై తన అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఓ చర్చా పత్రాన్ని జారీ చేసింది. చిల్లర వ్యాపారంలో విదేశీ కంపెనీలను ఎందుకు అనుమతించకూడదో తమ అభిప్రాయాలను వెల్లడించాలంటూ సాధారణ ప్రజలను అడిగింది. అందుకు గత ఏడాది జూలై 31వ తేదీని చివరి గడువుగా నిర్ధారించింది. ఈ చర్చా పత్రంలో 'ఇక్రియం' అనే పరిశోధనా సంస్థ రూపొందించిన నివేదికను ఉదాహరిస్తూ దేశం మొత్తంలో 2018 చిన్న వ్యాపారులను సంప్రదించినప్పుడు వీరంతా విదేశీ కంపెనీల ప్రవేశానికి అంగీకారం తెలిపారని ప్రభుత్వం తెలిపింది.

గమ్మత్తేమిటంటే ఈ నివేదికను రూపొందించిన ఈ సంస్థను నడిపేది ఎవరంటే – విదేశీ కంపెనీలకు పెద్ద పైరవీ కారయిన సదరు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు మాంటెక్ సింగ్ అహ్లూవాలియా భార్యమణి. అంటే తెర వెనుక ఎన్ని కుతంత్రాలు జరుగుతున్నాయో చెప్పకనే చెబుతున్నాయి. కూరగాయలు, పండ్లు, పూలు, పప్పులు, పంచదార, సౌందర్య సాధనాలు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువులు, గృహ నిర్మాణ వస్తువులు ఒకటేమిటి అన్ని వస్తువుల్ని అమ్ముతున్న చిల్లర వ్యాపారుల నోట్లో మట్టి కొట్టే బడా కంపెనీ – ప్రపంచ ఖ్యాతి పొందిన అమెరికా కంపెనీ 'వాల్‌మార్ట్' భారతదేశంలో అడుగుపెట్టింది. పిల్లికి చెలగాటం, ఎలుకకు ప్రాణ సంకటం మాదిరిగా ఇటువంటి విదేశీ కంపెనీలు ఆడిందే

ఆటగా పాలకుల్ని మధ్యపెట్టి పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడంలో చిల్లర వ్యాపారులు రోడ్లపై పడుతున్నారు. ఐక్యతలేని కారణంగానే నిత్యం ప్రభుత్వ అధికారుల, పాలకుల ఒత్తిళ్ల కారణంగా వారంతా పొంచి ఉన్న ప్రమాదాన్ని గుర్తించలేకపోతున్నారు. ఒకవేళ గుర్తించినా వారి చేతగానితనం వల్ల విదేశీ కంపెనీల ప్రభావానికి బలవుతున్నారు. దేశవ్యాప్తంగా చిన్న చిన్న గల్లీల్లో ఉండే దుకాణదారులు, తోపుడు బండ్ల వాళ్లు పల్లెల నుండి పట్నాల్లో బస్తీల వరకు సుమారు ఒకకోటి 20 లక్షల మంది ఉన్నారు.

ఒక కోటి 20 లక్షల దుకాణాలున్నాయి. వీటిలో పని చేసే వారి సంఖ్య 3 కోట్ల 30 లక్షల మంది ఉన్నారు. ఒక కోటి 70 లక్షల మంది వస్తు రవాణా చేస్తు ఇతర పనులలో వీటిపై ఆధారపడి జీవిస్తున్నారు. సుమారు 5 కోట్ల మంది తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ చిల్లర వ్యాపార రంగంలో జీవనం సాగిస్తున్నారు. అంటే కుటుంబంలో సగటున 4 సభ్యుల చొప్పున లెక్కించినప్పటికీ దేశంలో 20 కోట్ల మందికి ఈ చిల్లర వ్యాపారమే జీవనాధారం. వారం వారం జరిగే సంతలను కలుపుకుంటే ఇంకొక 26 కోట్లమందికి చిల్లర వ్యాపారమే ప్రాణాధారం. ఇంకొక నిజమేంటంటే 63 లక్షల ట్రక్కులు, లారీలలో రవాణా చేస్తున్నవారు, హమాలీలు, చాయ్, టిఫిన్లు అమ్మేవారు, తమ పంటల ఉత్పత్తులను అమ్ముకుని జీవించే లక్షలాది మంది రైతులు, వేలాది మంది అక్కౌంటేట్లు, ఇటువంటి కోట్లాది మంది బ్రతుకుల్ని నాశనం చేసే విదేశీ కంపెనీలకు మన ప్రభుత్వం అనుమతులిస్తుంది. ఈ చిల్లర వ్యాపారాల ద్వారా ప్రతీ సంవత్సరం 23 లక్షల కోట్ల రూపాయల వరకు అమ్మకాలు, కొనుగోళు జరగటం వల్ల దేశ 'జిడిపి' ఈ రంగం నుండే వస్తుంది. ఇన్ని రకాలుగా మన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడానికి రిటైల్ సప్లై సంస్థ అయిన వాల్‌మార్ట్ అధినేత మైకేల్ ద్యూక్ గతంలో అమెరికా అధ్యక్షుడి పర్యటనకు ముందే మన దేశంలో నెలరోజులుండి, ఈ చిల్లర వ్యాపారంలో విదేశీ సంస్థలను అనుమతించడానికి సంబంధిత రంగంలో విస్తృత అధ్యయనాలు జరిపి, బహుళజాతి కంపెనీలకు అనుకూల అభిప్రాయాలను మోసపూరితమైన ప్రకటనలతో ప్రజల్లో మేధావుల్లో కల్గించే ప్రయత్నాలు చేస్తున్నారు.

వాల్‌మార్ట్ లాంటి విదేశీ కంపెనీలకు మన దేశంలో చిల్లర వ్యాపార రంగంలో అనుమతివ్వటం వల్ల తక్కువ ధరకు వినియోగదారుకు వస్తువులందిస్తాయని, ప్రజలకు ఉద్యోగాలు దొరుకుతాయనీ, రకరకాల మోసపూరిత ఆశలు కల్పిస్తున్నారు. 65% కొకాకోలా కంపెనీ, 30% పెప్సీ కంపెనీ పెత్తనం చేస్తుంటే చెరకు రసాలు, షర్‌బత్‌లు, లస్సీలు, కొబ్బరి బొండాలు, సోడాలు అమ్ముకునేవారు 5% మాత్రమేమిగిలారు. 10 పైసల పెట్టుబడితో కొకాకోలాను 15 రూపాలయకు అమ్ముతున్న సంగతి మనందరికీ తెల్సు. ఇకపోతే నాణ్యత విషయానికొస్తే డా॥ శ్రీమతి సునీతా నారాయణ ఈ శీతల పానీయాలను ప్రమాదకరమైనవిగా నిరూపించడం జరిగింది. శ్రీరాందేవ్ బాబా ఈ పానీయాలను టాయిలెట్స్ శుభ్రం చేసే ఆసిడ్స్‌గా వర్ణించారు. 10 వేల లక్షల మందికి ఉద్యోగాలిస్తామని కోట్ల మంది బ్రతుకుల్ని నాశనం చేస్తున్నారు. అదేవిధంగా చిల్లర వ్యాపారుల్ని మధ్యవర్తులుగా చిత్రీకరిస్తున్నారు. పంట పొలాల్నుండి ఫ్యాక్టరీ ద్వారా వినియోగదారునికి వస్తువులు చేరటానికి 7 చేతులు మారటం వల్ల 100 రూపాయల ధర కల్గిన వస్తువు వినియోగదారునికి 120 రూపాలయకు వస్తుంది.

ఈ వ్యాపారులు 2 లేదా 3% లాభం తీసుకుంటారు. అయితే ఈ విదేశీ కంపెనీలు రైతుల నుండి 100 రూపాయలకు తీసుకొని వినియోగదారునికి 200 రూపాయల నుండి 300 రూపాయల వరకు అమ్ముతున్నారు. 2006లో కూడా సింగిల్ బ్రాండ్ రిటేల్ వ్యాపారంలో అమెరికాకు చెందిన కార్గిల్ కంపెనీ నేచురల్ ఫ్రేష్ పిండిని (గతంలో 5-6 రూ॥లు) 25-30 రూ॥లకు అమ్ముతుంది. రైతు నుండి దీనిని 8-9 రూ॥లకు కిలో చొప్పున తీసుకుంటున్నారు. ఆలుగడ్డలు 2-3 రూ॥లకు తీసుకొని 10 రూ॥ల చొప్పున ఆలు చిప్స్ అమ్ముతున్నారు. తమకు మధ్యవర్తులుండరని అంటూనే తమ ప్రకటనల కోసం సినిమా నటులు, టివి ఛానళ్ల కోసం కొన్ని కోట్లు ఖర్చు పెడ్తున్నాయి. అగ్రరాజ్యాలు మన రైతులకిచ్చే సబ్సిడీలను తొలగించడానికి ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నారు. సరిహద్దుల ఆక్రమణలతో పాటు మన మార్కెట్లను కొల్లగొడుతున్నాయి. అంతేగాక విషపూరిత బి.టి. విత్తనాలను రైతులకందిస్తూ వ్యవసాయ రంగాన్ని కూడా నాశనం చేస్తున్నాయి.

అన్ని రాజకీయ పక్షాలకు చెందిన పార్లమెంటు సభ్యులతో కూడిన ఒక స్థాయిలో సంఘం దేశవ్యాప్తంగా అధ్యయనం చేసి రూపొందించిన నివేదికలో విదేశీ కంపెనీల ప్రవేశంతో (1) ప్రజలు ఉపాధి కోల్పోతారని తద్వారా బ్రతుకు తెరువు పోతుందని (2) గుత్తాధి పత్యం ఏర్పడుతుందని (3) జిడిపిలో చిల్లర వ్యాపార రంగం వాటా తగ్గుతుందని తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ పతనమౌతుందని 2009 జూన్ ఎనిమిదవ తేదీన పార్లమెంటుకు వివరించారు. దీనిని తుంగలో త్రొక్కి మన స్వార్థ రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోటానికి వాల్‌మార్ట్ వంటి విదేశీ కంపెనీలకు ఎర్ర తివాచీ పరుస్తున్నారు.

అమెరికా, యూరప్‌లాంటి పాశ్చాత్య అగ్ర దేశాల ఆర్థిక వ్యవస్థను ఒకసారి పరిశీలిస్తే తమ స్వంత ఆదాయంతో కూడా బ్రతుకలేని దుర్భర జీవితాన్ని వారు గడుపుతున్నారు. ఇతర దేశాల ఆదాయాన్ని దోచుకోటాన్ని వివిధ పద్ధతుల్ని అవలంభిస్తున్నారు. ఈ విదేశీ కంపెనీలు ఈ విధంగా విదేశాల్లో సంపాదించిన ఆదాయంపై అమెరికా 35% పన్ను వేస్తుంది. మిగతా 65% విదేశీ కంపెనీలు ఉంచుకుంటున్నాయి. తద్వారా అమెరికా తమ మొత్తం రెవిన్యూ వసూళ్లను 66% వరకు సమకూర్చుకుంటున్నది.

అగ్రదేశంగా చెప్పుకుంటున్నా అమెరికాను గమనిస్తే అక్కడ 26% నల్లజాతీయులు పేదవారే! శ్వేత జాతీయుల్లో 8% మాత్రమే ధనికులు. ప్రతీఏటా నల్లజాతీయుల్లో పేదరికం పెరుగుతుంది. అలాగే ప్రతీ ఏటా అక్కడి బాలల్లో నిరక్షరాస్యత పెరగటమే గాక వారికి కనీస అవసరాలు కూడా కల్పించలేని దౌర్భాగ్యం పెరుగుతుంది.

అంతేగాక అమెరికా విదేశీ పెత్తనం ద్వారా అక్రమంగా సంపాదించిన డాలర్లు, అప్పుల ద్వారా తెచ్చిన డాలర్లు అక్కడి ప్రజల జీవనోపాధికి అవసరమైన కనీస సౌకర్యాలు గానీ, మౌలిక సౌకర్యాలు గానీ సమకూర్చటానికి 50% కూడా సరిపోవడం లేదన్న విషయం గమనార్హం.

******

CLDP - RIDF SUCCESS STORIES మెదక్ జిల్లా

# మెతుకు సీమలో బతుకు మారింది

పంటల దిగుబడి పెరగడానికి సారవంతమైన భూమి,నీరు ముఖ్యమని రైతులందరికీ తెలిసిందే. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఎన్ని వున్నా.. నేలలో సారం, నీరు లేక పోతే ఉపయోగం లేదు. తరతరాలుగా మన రాష్ట్రంలోని దళితులు రైతులుగా శ్రమిస్తున్నారు. వారి ప్రధాన జీవన వ్యాపకం వ్యవసాయమే. వారికి వున్న ఏకైక ఆస్తి భూమి. సొంత భూమి వారిని తమ కాళ్లమీద తాము నిలబడేట్టు చేసింది. వారి మనుగడకు, ఆదాయానికి, గౌరవానికి భూమే ఆధారం. చిన్నచిన్న కమతాలకు యజమానులుగా వున్న దళితులు, గిరిజనులు తమ బంజరు భూముల్లో వ్యవసాయం అసాధ్యమై అప్పులు, సామాజిక వివక్షకు గురై కాల క్రమంలో వ్యవసాయకూలీలుగా మారారు. వారికి తమజీవితాలను మెరుగు పరుచుకునే అవకాశాలు లేకుండా పోయాయి.పూట గడవడం కోసం ఏదో ఒక పనిచేయడం తప్ప మరోదారి లేకుండా పోయింది. వారికి సుస్థిరమైన జీవనాధారం కల్పించడానికి, వారి ఆత్మగౌరవాన్ని పునరుద్ధరించడానికి ప్రభుత్వం వారి బంజరు భూముల్లో బంగారం పండించే దారి చూపింది. గ్రామీణాభివృద్ధిశాఖ ద్వారా సిఎల్‌డిపి. ఇందిర జలప్రభ కార్యక్రమాన్ని నాబార్డు (ఆర్ఐడిఎఫ్) ఆర్థిక సాయంతో రాష్టవ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో నిర్వహించి, బీడుభూములను సారవంతం చేసి దళిత, బడుగు, బలహీన వర్గాల్లో ఆత్మస్థైర్యం కలిగించింది.

ఇసుక తేలి, సారవంతమైన పైపొరలు కొట్టుకు పోయి, ముళ్లచెట్లపొదలతో నిండిన బీడుభూములను సాగులోకి తీసుకురావడం సామాన్యం కాదు. కానీ పేదల పట్టుదల, తపన అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది. పేదరైతుల్లో ఏదైనా సాధించగలమన్న నమ్మకం కలిగింది. మగవారిలో మహిళాశక్తిని గుర్తించే మార్పు కలిగింది. చెరువుల్లో పూడిక తీసి ఒండ్రుమట్టిని చేలకు తరలిస్తున్నారు. బంజరుభూములన్నీ సారవంతంగా, పచ్చగా మారుతున్నాయి.

మెదక్‌జిల్లా, ఝురాసంగం, జహీరాబాద్ మండలాల్లోని రెండు గ్రామాలకు చెందిన పేదరైతులు తమకాళ్లమీద తాము నిలబడగలిగి, తమఅభివృద్ధిని తామే సాధించుకునే క్రమంలో వారి సంతోషాలనూ, విజయాలనూ వారి ముఖాల్లోని కొత్తవెలుగును చూద్దాం రండి...







ఝురాసంగం మండలం, సిద్ధాపూర్ గ్రామంలోని సి.ఎల్.డి.పి. లబ్ధిదారులు

## బీడుభూమి సాగులో బీకాం విద్యార్థి

"మా అమ్మా, అన్నయ్య గతంలో కూలీ పనులకు పోయేటోళ్లు. నేను జహీరాబాద్‌లో బికాం చదువుతున్నాను. పేదరికం వల్ల చదువుకుంటూనే పొలం పనులు కూడా చేస్తున్నా. చెరకు నరకడం, మొక్కలు నాటడం వంటి పనులకు పోతున్నా.


మా కుటుంబానికి ఎకరా 14 కుంటల భూమి ఉంది. 2005 నుండి గ్రామీణాభివృద్ధిశాఖ వారు మా భూమిని అభివృద్ధి చేసుకోవడానికి సాయం చేశారు. దీంతో ముళ్ల కంపలు, రాళ్లతో నిండిన భూమిలో 35 మామిడి, 100 బత్తాయి చెట్లు నాటి పండ్లతోటలుగా మార్చాం. సీఎల్‌డీపీ కార్యక్రమంలో మాకు బోర్లు, మోటార్లు, డ్రిప్ సౌకర్యం కల్పించారు. ఇపుడు మేం కూలిపనుల కోసం ఎదురుచూడకుండా మా పొలంలో మా పనులు చేసుకుంటున్నాం. అంతర పంటలుగా కూరగాయలు, కందులు,పెసలు పండిస్తున్నాం. పొలంలో బోర్లు వేసి నీటిని తోడేస్తే కొంతకాలానికి భూగర్భజలాలు అడుగంటి పోకుండా, పక్కనే వాన నీటిని నిలువ ఉంచడానికి చిన్న నీటిగుంటలను తవ్వాం. మా బీడు నేలను సారవంతంచేసి పండ్లతోటలు పెంచాక ఆర్థికంగా, సామాజికంగా గౌరవం పెరిగింది. మరో ఏడాదిలో పండ్లు చేతికివచ్చాక మా జీవితాలు స్థిరపడతాయనే నమ్మకం కలిగింది. మా అమ్మ ముద్దబంతి పొదుపు సంఘాల్లో కొద్ది మొత్తాన్ని పొదుపు చేస్తోంది.

ప్రభుత్వం అందిస్తున్న సహకారం, పథకాల వల్ల మేము కొంత స్వయం సమృద్ధిని సాధించాం. నేను భవిష్యత్తులో పీజీ చదివి మంచి ఉద్యోగం చేయాలనుకుంటున్నా."

బేగరి శ్రీనివాస్ (20), సిద్ధాపురం ఝరాసంగం మండలం



**ఝరాసంగం మండలం సిద్ధాపురంలో నీటి పారుదల సౌకర్యాలు లేవు. దీనివల్ల వ్యవసాయం చేయడం చాలా ఖర్చుతోనూ, కష్టంతోనూ కూడిన పని అవుతున్నది. బీడునేలను బాగుచేసుకున్నప్పటికీ మాకు నీళ్లసమస్య వెంటాడుతోంది అంటారు గ్రామస్థులు. అయినప్పటికీ ప్రతీ నీటిచుక్కను డ్రిప్‌ల ద్వారా చెట్లకు అందించి బంజరునేలలను సారవంతంగా మార్చారు...**



మామిడితోటలతోపాటు చెరుకును పండిస్తున్న కొనింటి ధనరాజ్

"గతంలో రోజూ కూలీలుగా బతికేవాళ్లం. ఇక్కడంతా వర్షాధార పంటలే పండుతాయి. కందులు, జొన్నలు, సజ్జలు, పత్తి, ఇతర పంటలు పండుతాయి. దీని వల్ల మేము తినడానికి, బతకడానికి చానా కష్టపడేవాళ్లము.

మాకు 5 ఎకరాల భూమి ఉంది. గతంలో ఈ భూమి అంతా బీడే. చెట్లు, ముళ్ల కంపలు, రాళ్లతో నిండిన భూమి. సకాలంలో వర్షాలు కురిసినా ఈ భూమిలో పంటలు పండేవి కాదు. సీఎల్‌డీపీ కార్యక్రమంతో ఈ భూమిని మేము బాగు చేసుకున్నాం. ఉపాధి హామీపథకంలో మా భూమిని చదును చేయడం, చెట్లు కొట్టడం, పొలం చుట్టూ కందకాలు తవ్వుకోవడం, మొక్కలు నాటడం వంటి పనులు చేశాము.



బేగరి రాములు

ప్రభుత్వమే బోర్లు వేయించి, మోటార్లు, డ్రిప్ సిస్టమ్, కరెంటును సప్లైచేసింది. దీంతో 350 మామిడి చెట్లు పెట్టుకున్నాం. ఇపుడు కూలికి పోకుండా గౌరవంగా బతుకుతున్నాం. అంతర పంటలుగా కూరగాయలు, జొన్నలు, అల్లం, సజ్జలు, ఇతర పంటలు పండించుకుంటూ కాస్తోకూస్తో సంపాదించుకోగలుగుతున్నాం.

మా బీడునేలను సారవంతంగా మార్చాక ఆర్థికంగా, సామాజికంగా బాగున్నాం. నాకు ముగ్గురు కొడుకులు. మా పెద్దకుమారుడు చిన్నహోటల్ పెట్టుకున్నాడు, మరో కుమారుడు ఆటో కొనుక్కొని జీవితాన్నిసాగిస్తున్నాడు. చివరివాడిని కాలేజీలో చదివిస్తున్నాను. ఇప్పుడు గతంలో కంటే ధైర్యంగా బతుకుతున్నాం. మా ఆదాయంలో కొంత మిగిల్చి పొదుపుసంఘాల్లో పొదుపు చేసుకుంటున్నాం.

ప్రభుత్వం అందిస్తున్న సహకారం, పథకాల వల్ల మా కాళ్లమీద మేం నిలబడ్డాం"

**– తెల్లులక్ష్మయ్య(56)**, సిద్ధాపురం

### అంతర పంటలతో ఆదాయం

"ఇక్కడ వర్షం వస్తేనే పంటలు పండుతాయి. లేకుంటే ఎండుతాయి. ఇక్కడందరూ కందులు, జొన్నలు, సజ్జలు, పత్తి, ఇతర పంటలు పండిస్తారు.

నాకు ఎకరంన్నర భూమి ఉంది. ఇంతకు ముందు అక్కడంతా బీడే. చెట్లు, ముళ్ల కంపలతో ఏమాత్రం సాగు యోగ్యంకాని భూమి. ప్రభుత్వం సాయంతో ఈ భూమిని మేము బాగు చేసుకున్నాం.

ఉపాధి హామీలో భూమిని చదును చేయడం, చెట్లు కొట్టడం,పొలం చుట్టూ కందకాలు తవ్వుకోవడం, మొక్కలు నాటడం వంటి పనులు చేశాము. ప్రభుత్వమే బోర్లు వేయించి, మోటార్లు, కరెంట్ ఇచ్చింది. మా పొలంలో 50 మామిడి చెట్లను పెట్టుకున్నా. మరో ఏడాదికి అవి కాయలు కాసి మాకు ఆదాయం అందుతుంది. అప్పటి వరకు ఆగకుండా అంతరపంటలుగా కూరగాయలు, జొన్నలు, అల్లం, సజ్జలు, ఇతర పంటలు పండించుకుంటున్నాం. వీటి మీది వచ్చే ఆదాయం మా కనీస అవసరాలకు సరిపోతుంది. ఎందుకూ పనికిరాని భూమి సారవంతంగా మారడంతో మాలో ఆత్మవిశ్వాసం పెరిగింది ఆర్థికంగా, సామాజికంగా గౌరవం పెరిగింది. నాకు ఒక కుమార్తె. ఈ భూమిని అభివృద్ధి చేసిన తరువాతే మా కూతురు వివాహాన్ని చేశాను. గతంలో కన్నా నా జీవితం బాగుంది. స్వయంసహాయక సంఘాల్లో కొంత డబ్బు పొదుపు చేసుకుంటున్నాం"

**మహమ్మద్ మియా సయ్యద్(50)**, సిద్ధాపురం



# నాడు బంజరు భూమి
# నేడు బంగారు భూమి



సయ్యద్ మహమ్మద్ మియా, తెల్లులక్ష్మయ్య

### పిల్లలకు మంచి చదువులు

"ఇక్కడందరూ కూలీపనుల మీద ఆధారపడి బతికే పేదవాళ్లే. సర్కారీ సార్లు వచ్చి ఇలా ఎంతకాలం బతుకుతారు, మీ కాళ్లమీద మీరు నిలబడాలి అంటూ మా బంజరు భూములను బాగుచేసుకోవడానికి సాయం చేశారు. అలా నాకున్న మూడు ఎకరాల బంజరు నేలను సాగులోకి తెచ్చాను. ప్రభుత్వమే బోర్లు వేయించి, మోటార్లు ఇచ్చింది. 110 మామిడి మొక్కలను కూడా ఇచ్చింది. ఇప్పుడవి పూతకు వచ్చాయి. అంతర పంటలు పండిస్తూ కాస్తోకూస్తో సంపాదించుకుంటున్నాం.

మా బీడు నేల అభివృద్ధి తరువాత ఆర్థిక సమస్యలు పెద్దగాలేవు. నాకు ఒక కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బాబును కాలేజీలో బీఎస్సీ, ఆడపిల్లలు హైస్కూల్‌లో సదివిస్తున్నాను. నా భార్య పొదుపు సంఘాల్లో కొద్ది మొత్తాన్ని రేపటి అవసరాలకు దాస్తుంది. ఇంతకు ముందుకంటే బతుకు బాగానే ఉంది."

**– బేగరి రాములు (60),** సిద్ధాపురం

### వీళ్లు బతుకుతూ మరికొందరికి బతుకునిస్తున్నారు

"మా గుడిపల్లెలో ఎక్కువమంది రైతుకూలీలే. భూములున్నా నీటి కొరత ఎక్కువ. అందుకే కందులు, కొర్రలు, జొన్నలు, సజ్జలు లాంటివి పండిస్తాం. మాకు మూడు ఎకరాల భూమి ఉంది. గతంలో ఈ భూమి అంతా బీడే. కయ్యలు, చెట్లు, ముళ్ల కంపలు, రాళ్లు రప్పలతో ఉండేది పశువులుకు మేతకూడా పెరిగేది కాదు. ప్రభుత్వం చేయూతతో ఈ భూమిని బాగు చేసుకున్నాం. దీంట్లో 70 మామిడి చెట్లు పెంచుతన్నాం, అంతర పంటగా ఉల్లి, అల్లం పండిస్తున్నాను. వీటి మీద ఆదాయం బాగుంది. దీంతో మరో ఎకరంలో సొంతంగా చెరకు పండిస్తున్నాను. మాకు ఒక బోరు వుంది కానీ దానివల్ల మా పొలాలు పూర్తిగా తడవడం లేదు. మరో బోరు కోసం ప్రభుత్వం సాయం చేయాలి. కూలికి వెళ్లే పనిలేకుండా ధైర్యంగా సొంతభూమిలో పనిచేసుకుంటూ బతుకుతున్నాం. అవసరమైనపుడు ఇతర కూలీలకు కూడా పనికల్పిస్తున్నాం. గతంలో తిండిగింజలకు చాలా ఇబ్బందిపడేవాళ్లం. బీడునేల అభివృద్ధి తరువాత మామీద మాకు నమ్మకం పెరిగింది.మా పొలాల్లో పనులు చేసుకుంటూ బయట పనులకు కూడా పోతున్నాం.

మాకు నలుగురు పిల్లలుచిన్నవారు పెద్ద బాబును చదివిస్తున్నాం. పరిశుద్ధ గ్రూప్‌లో సభ్యులుగా ఉన్నాము. పిల్లల చదువుల కోసం కొంత పొదుపు చేసుకుంటున్నాం. గతంలో రూ.5 వేలు రుణం తీసుకుని ఇంటిపనికి వాడుకున్నాము. ప్రభుత్వం అందించిన సాయంవల్ల మా బతుకులుబాగుపడ్డాయి."

**కొనెంట ధన్‌రాజ్(33),** గుడిపల్లె, జహీరాబాద్ మండలం

### పచ్చని తోటలు చూస్తుంటే పరవశం

"ఇంతకుముందు మేము రోజూ కూలీకి పోయి బతికేటోళ్లం. ఇక్కడ వానచుక్కపడితేనే పంటలు పండుతాయి. కందులు, జొన్నలు, సజ్జలు, పత్తి ఎక్కువగా పండిస్తాం. దీని వల్ల మేము తినడానికి, బతకడానికి చానా కష్టపడేవాళ్లము. మా గ్రామంలో అందరికీ ఎంతో కొంత భూమి ఉంది కానీ దాని మీద ఆదాయంలేదు. ఏపని దొరికితే అదే చేసేటోళ్లం. మాకు మూడు ఎకరాల భూమి ఉంది కానీ అంతా బీడే, గింజకూడా మొలవదు. ముళ్ల పొదలు, రాళ్లు రప్పలతో నిండిన భూమి. అలాంటి నేలను సర్కారు సాయంతో సాగులోకి తెచ్చుకున్నాం.

ఉపాధి హామీలో భూమిని చదును చేసి, ముళ్లపొదలు కొట్టేసి, పొలం బాగయ్యాక పండ్లచెట్లు వేసుకున్నాం. ప్రభుత్వమే బోర్లు వేయించి, మోటార్లు ఇచ్చింది. 105 మామిడి చెట్లు పెట్టుకున్నాం. ఇప్పుడు కూలికి వెళ్లకుండాబతుకుతున్నాం. మొక్కలతో పచ్చగా మారినమానేలనుచూసుకుంటున్నపుడు ఎంతోతృప్తిగాఉంటుంది. కూరగాయలు, జొన్నలు, సజ్జలు, పండిస్తూ కాస్తోకూస్తో సంపాదించుకోగలుగుతున్నాం.

అంతరపంటల వల్ల ఒక్కోసారి లాభాలు వస్తున్నాయి. తిండికి, ఇతర అవసరాలకు ఇబ్బంది లేకుండా ఉంది. మాకు ముగ్గురు కుమారులు. వాళ్లు కూడా వ్యవసాయంలో సాయంగా ఉన్నారు. సాగుతో పాటు మేకలు పెంచుతూ మరింత ఆదాయం పొందుతున్నాం. తోటలు పెంచక ముందు ఎవరైనా కూలికి పిలుస్తారేమోనని చూసే వాళ్లం. ఇపుడు మా సొంత పొలంలోనే పనులు చేసుకొంటూ సొంతంగా బతుకుతున్నాం."

**– శివమ్మ (45)**
సిద్ధాపురం,
ఝరాసంగం





## MEDAK, CLDP - RIDF - XV


NAME OF CLUSTER TOTAL BENEFICIRIES

| | Total Block | SC | ST | BC | OC | Total |
|---|---|---|---|---|---|---|
| Andole | 12 | 386 | 21 | 105 | 3 | 515 |
| Narayankhed | 4 | 124 | 68 | 45 | 3 | 240 |
| Zaheerabad | 15 | 548 | 186 | 94 | 30 | 858 |
| Narsapur | 7 | 148 | 113 | 68 | 6 | 335 |
| Gajwel | 3 | 209 | 0 | 9 | 0 | 218 |
| Ramayampet | 9 | 334 | 101 | 9 | 1 | 445 |
| Siddipet | 2 | 78 | 0 | 4 | 0 | 82 |
| Grand Total | 56 | 1997 | 556 | 355 | 43 | 295 |

రైతులను పలకరించాక "మా భూముల్లో పచ్చని పండ్లతోటలు పెంచుతామని ఏనాడు ఊహించలేదు" అని ఆనందంగా చెబుతున్నారు. భూముల్లో సాగుచేయడమే కాక అన్ని రకాల అంతరపంటలు పండిస్తామంటున్నారు. గ్రామీణాభివృద్ధిశాఖ మాకు గౌరవంగా బతికే ధైర్యాన్నిచ్చింది" అంటారు బేగరిరాములు. పొలాల చుట్టూ జామ, నిమ్మ, సీతాఫలం, సపోటా చెట్లు పెంచుకొని కొన్ని గేదెలను తెచ్చుకొని భూమిలో పశుగ్రాసాన్ని పెంచి పాలవ్యాపారం చేసుకోవాలని ఉంది అంటుంది శివమ్మ. వీరిలో ఆత్మవిశ్వాసం చూశాక వీరు కలలు కనడమేకాదు వాటిని నిజం చేస్తారనిపిస్తోంది.

**వచ్చిన మార్పు**

1. పేదలకు సొంత భూములను నిర్వహించుకోగల సామర్థ్యం పెరిగింది.
2. వ్యవసాయంలోని నైపుణ్యాలు తెలిశాయి. బడుగు, బలహీన వర్గాల మధ్య ఐక్యత పెరిగింది. కలిసిపనిచేస్తే ఏదైనా సాధించగలమనే నమ్మకం కలిగింది.
3. పేదలకు వ్యక్తిగత భద్రత, ఆదాయ భద్రత పెరిగింది
4. పేద రైతుల ఆదాయంలో కొంత మిగిల్చి పొదుపు చేస్తున్నారు
5. ఆహారం కోసం వెతుకులాడే శ్రమను తగ్గించి నిశ్చింతగా పనులు చేసుకుంటున్నారు.
6. పట్టణాలకు ఉపాధి కోసం వలసలు పోయే వారి సంఖ్యతగ్గింది.



గుడుపల్లెలోని తమ మామిడితోటలో అంతర్‌పంటగా ఉల్లిగడ్డలు పెంచుతున్న ధనరాజ్, సుధాకర్, శ్యామ్‌సన్ *(ఇన్‌సెట్‌లో వారి కుటుంబసభ్యులు)*

### ఎండిన నేలలో పండిన పండ్లు

"ఆరేళ్ల క్రితం మాకున్న మూడు ఎకరాల బంజరు భూమిని సాగుచేయలేక ఏపని దొరికితే దానికి పోయేవాళ్లం. ఇలాంటి స్థితిలో ప్రభుత్వం మాకు అండగా ఉండి మా నేలను సారవంతంగా మార్చుకునే అవకాశం కల్పించింది. 200 మామిడి చెట్లు పెట్టుకున్నాం. గత ఏడాది నుండి పండ్లు చేతికి వస్తున్నాయి. కూలి పనుల కోసం ఎదురు చూడకుండా ఆత్మస్థైర్యంతో బతుకుతున్నాం. అంతర పంటలుగా ఉల్లిగడ్డ కూరగాయలు పండించుకుంటున్నాం. స్థిర ఆదాయం రెండు వేలకు పైగా వస్తుంది.
నాకు ఐదుగురు పిల్లలు. బాబును హైదరాబాద్ దగ్గర ఇస్నాపూర్ స్కూల్లో పదివిస్తున్నాను. అందరం కలిసిమెలసి పనిచేయడం వల్ల మా గ్రామంలో అందరం కలిసిమెలసి ఉంటున్నాం. ఎండాకాలంలో బోర్లలో నీరు ఉండడం లేదు. ప్రభుత్వం మరో బోర్ వేయిస్తే మాకు కొంత మేలవుతుంది.
**-కొనెంట సుధాకర్(30),** గుడిపల్లె

### పల్లెలో పరపతి పెరిగింది

"మా అమ్మా, నాన్న, అన్నయ్య అందరికీ ఆధారం కూలీపనులే.
మాకున్న ఐదున్నర ఎకరాల బంజరు భూమిని ప్రభుత్వం సాయంతో బాగుచేసుకున్నాం. మోటార్లు, డ్రిప్ సిస్టమ్, కరెంటును ఇచ్చారు. ఇదంతా ఏడేళ్ల క్రితం జరిగింది. అపుడు 100 మామిడి మొక్కలు నాటాం. ఇపుడవి పండ్లను ఇస్తున్నాయి. వాటి మీద ఆదాయం కూడా బాగానే వచ్చింది. అంతర పంటలుగా కూరగాయలు పెంచుతున్నాం. నేను పొలం పనులు చేస్తూనే పదవ తరగతి చదువుకుంటున్నాను. ఆర్థికంగా అభివృద్ధి సాధించాం. సమాజంలో గౌరవం పెరిగింది. ఇంతకుముందు మా వైపు చూడని వారు కూడా ఇప్పుడు అప్పు అడిగినా ఇస్తున్నారు. మా అన్నయ్య ఈ మధ్యే కొంత భూమిని కొని వ్యవసాయం చేసుకుంటున్నాడు. బతుకు తెరువుకు లోటు లేదు" అన్నాడు గుడిపల్లెకు చెందిన కొనెంట శ్యామ్‌సన్.

Report & Photos by Shyammohan - Cell : 9440595858

# తమిళవేదం - తిరుక్కుఱళ్

- డాక్టర్ గాలి గుణశేఖర్
ప్రిన్సిపాల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అద్దంకి. ఫోన్ : 96186 12495



తిరుక్కుఱళ్ గ్రంథం తమిళ భాషా సాహిత్యంలో మిక్కిలి ప్రశస్తిగాంచింది. తమిళేతరుల్లోను ఎక్కువ ప్రచారంలో ఉన్న గ్రంథం ఇది. తమిళ ప్రజలకిది వేదం. పరమ పవిత్రం. తమిళ వేదమనే పేరుతోనే ఈ గ్రంథాన్ని వ్యవహరిస్తున్నారు. జీవిత గమనంలోని అన్ని సందర్భాలకు అనుకూలించే చక్కటి సూక్తులు **తిరుక్కుఱళ్** లో చూడవచ్చు. తమిళప్రాంత రాజకీయ నాయకులు, పండితులు, పామరులు సైతం ఈ సూక్తుల్ని సందర్భానుగుణంగా పేర్కొంటారు. వేమన, సుమతీ శతకాల వంటి అనేకమైన గొప్ప గ్రంథాలు తెలుగులో ఉన్నా నిత్య వ్యవహారంలో తెలుగు వారు వాటిని ఉటంకించడం అరుదుగా కన్పిస్తుంది.



గొప్ప అనుభవసారమైన ఈ సూక్తులు సముద్రంకంటె గంభీరమైనవిగా, పర్వతం కంటె ఉన్నతమైనవిగా, భూమికంటె విశాలమైనవిగా కీర్తిగాంచాయి. తెలుగులోనే కాక దేశ విదేశీ భాషలు పెక్కింటిలో తిరుక్కుఱళ్ అనువాదాలు వెలువడ్డాయి. తమిళ భాషలో కోట్లాది ప్రతులు అమ్ముడయ్యాయి. ఈ గ్రంథ రచనాకాలాన్ని పలువురు పండితులు పలురకాలుగా పేర్కొన్నారు. క్రీ.పూ 3వ శతాబ్దం మొదలు క్రీ.శ. 3వ శతాబ్దం వరకు కాలనిర్ణయాలు జరిగాయి. అత్యధికులు అంగీకరించిన కాలం క్రీ.శ. 3 వ శతాబ్దం.

దాదాపు 1800 సంవత్సరాల నాటి గ్రంథమైనా ఇందులో ఎటువంటి ప్రక్షిప్తాలు (ఇతరులు కల్పించినవి) లేవు. వేమన పద్యాలలో అనేకం ప్రక్షిప్తాలని పండితుల కథనం. 20వ శతాబ్దంలో వేమన పద్యాలకు విషయానుగుణమైన వర్గీకరణ జరుగుతున్నవి. కాని తిరుక్కుఱళ్ సూక్తుల్ని కవి చక్కటి శాస్త్రీయ పద్ధతిలో విభజించి రచించారు. ప్రక్షిప్తాలు లేకపోవడానికి ప్రధాన కారణం ఇది.

ఈ గ్రంథంలో రెండు పాదాలతో రూపొందిన 1330 సూక్తులున్నాయి. ధర్మ, అర్థ, కామ మనే ప్రధాన విభాగాలుగా 133 సూక్ష్మ విభాగాలుగా, ఒక్కొక్క సూక్ష్మ విభాగంలో పది సూక్తులుగా రచింపబడిన గ్రంథం ఇది. ధర్మవిభాగంలో 38 ఉపశీర్షికలతో 380 సూక్తులు; అర్థవిభాగంలో 70 ఉపశీర్షికలలో 700 సూక్తులు; కామవిభాగం లో 25 ఉపశీర్షికలలో 250 సూక్తులున్నాయి. అల్పాక్షరాలలో అనల్పార్థ రచన అన్నదో అక్షరాల ఈ సూక్తులకు వర్తిస్తుంది.

**'తిరుక్కుఱళ్'** శబ్దంలోని తిరు పదానికి శ్రీ అని అర్థం. (శ్రీ నుంచి పుట్టినదే తిరు శబ్దం). కుఱళ్ ఛందస్సులో సూక్తులన్నీ రచింపబడటం వల్ల ఈ గ్రంథానికి తిరుక్కుఱళ్ అనే పేరు ప్రసిద్ధిమయింది. మొత్తం పదిపేర్లలో ఈ గ్రంథం వ్యవహరింపబడింది. కవి పేరు **తిరువళ్ళువర్** అని ప్రసిద్ధమయినా, ఆయనకు కూడా దశవిధ నామాలున్నాయి.

కుఱళ్ అని కాక కురల్ అనే శబ్దం ఉన్నట్లయితే దానికి వాక్కు, సూక్తి అని అర్థాలు వర్తిస్తాయి. గ్రంథం లోనివి సూక్తులే కనుక తెలుగు అనువాదానికి **శ్రీవాణి** అనే పేరు పెట్టడం జరిగింది. 1989వ సంవత్సరంలో ఈ గ్రంథం అనువదింపబడి 1993లో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆర్థిక సహకారంతో ప్రచురింపబడింది. అప్పుడు ఛందోబద్ధమైన పద్యాలను (ఆటవెలది లేదా తేటగీతిలోని రెండు పాదాలు) ప్రచురించాను. సులభశైలిని శక్తి మేరకు పాటించినా అవి కూడా అల్పసంఖ్యాకులకే అర్థమవుతున్నాయి. కనుక మరికొంత మార్పులు గావించి, వాటి తాత్పర్యాలను కూడా వ్రాస్తున్నాను. వాటిని 'గుండ్లకమ్మ' మాసపత్రికలో వరుసగా ప్రచురిస్తున్నందుకు శ్రీ కొండలరావు గారికి ధన్యవాదాలు.

## 22. ఉపకారం

**211. ఫలరహిత హిత ముపకృతి, ఇల కురిసెడు వాన కే యుపకారము వసుధ యొసగు ?**
ఫలితాన్ని ఆశించకుండా చేసే సహాయమే ఉపకారం అవుతుంది. ప్రపంచం నుండి ప్రత్యుపకారాన్ని ఎదురుచూడకుండా వర్షం పడడమే అందుకు చక్కటి ఉదాహరణ.

**212. అర్హులైన వారి నాదు కొనుట కగు చెమట నోడ్చి సొమ్ము జేర్చు టెల్ల**
ఉపకారి, శ్రమించి గడించిన సంపద పాత్రులైన వారిని (సాయం నిజంగా కావలసిన వారికి) రక్షించడం కోసమే వినియోగింపబడుతుంది.

**213. ఉపకృతికి సమమగు ఉత్తమ ధర్మంబు ఇహపరంబు లందు ఎంచ లేము**
ఇతరులకు సాయం చేసే మంచి గుణం కంటె గొప్ప ధర్మం మానవ లోకంలో చూడలేము, దేవలోకం లోను కనుగొనలేము.

**214. ఒప్పునెరిగి పరులకొసగ ప్రాణము గల వాడగు, తదితరుడు వట్టి శవము**
లోకవర్తనను గమనించి, పాత్ర నెరిగి ఇతరులకు సాయం చేసినవాడే ప్రాణంతో ఉన్నవాడు. అలా కాని వాడు చచ్చిన వాడికిందే లెక్క.

**215. నీరు నిండిన కొలనూరి కుపకరించు భాతి నొప్పు జ్ఞాని పడయు సిరులు**
నీటితో నిండుగా కళకళలాడే కొలను ఊరికి ఉపయోగపడినట్లే, ప్రపంచపు పోకడను గ్రహించిన జ్ఞాని సంపదలు ప్రజలకు ఉపయోగపడతాయి.

**216. పల్లెనడుమ నున్న ఫలవృక్ష మొదవెడు భంగి యగును నీతి పరుని సిరులు**
ఊరి మధ్య నున్న పళ్ళ చెట్టు పల్లె ప్రజల కందరికీ ఉపయోగపడేటట్లు ఉపకారి సిరులు ప్రజాశ్రేయస్సుకు వినియోగింపబడతాయి.

**217. అంగముల కెల్ల నౌషధ మగుచు నొదవు చెట్టు వలె నగు సన్మతి సిరులు భువిని**
శరీరావయవాలకన్నిటికీ చక్కటి ఔషధంగా ఉండగల చెట్టు అందుబాటులో ఉండడం వంటిది. ఉపకారి వద్ద ఉన్న సంపదలు.

**218. సిరి తరిగిన కూడ ఒరుల కుపకరింప జంకరు నయవిదులు సర్వవిధముల**
ఇతరులకు సాయం చెయ్యడమే ఆశయంగా ఉన్న గొప్పవారు, తమ సంపదలు హరించుకుపోయినా ఆ కర్తవ్యాన్ని ఆచరించడం కోసం అన్ని విధాలా ప్రయత్నిస్తారు.

**219. లేదు యనిన వేళ లేమి నొందితినని లోకహితుడు మనము లోన కుందు**
ఇతరులకు సాయం చెయ్యలేని స్థితిలో మాత్రమే లోకహితం కోరే ఉపకారి తాను దరిద్రుణ్ని అయ్యానని భావించి దుఃఖిస్తాడు.

**220. ఉపకృతిని కీడొదవిన నయ్యపన యమును తనను అమ్ముకొని యయిన కొనుట యొప్పు**
ఉపకారం వల్ల ఎవరికైనా హాని కలిగినట్లయితే ఆ కీడును తన్ను అమ్ముకొని అయినా (సంపదలన్నిటినీ వదులుకొని) తొలగించడం ధర్మం.

## 23. ఈవి

**221. ఈవిలేని వాని కిచ్చుట; ఇతరంబు లెల్ల ఫలిత మెంచి యిచ్చుట యగు**
తిరిగి ఇవ్వలేని దరిద్రులకు ఏ విధంగా అయినా ఆదుకోవడాన్నే ఈవి (దానం) అంటారు. అలా కాక ఇతరత్రా చేసే ఏ పని అయినా ఫలితం ఆశించి చేసేవి.

**222. పడయుట యుచిత మైనను పాప, మీవి స్వర్గమది లేని దైనను సన్మతంబు**
ఇతరుల నుంచి వస్తువు తీసుకోవడం ప్రపంచం అంగీకరించినా (దానం పొందడం) అది చేటును కలిగిస్తుంది. స్వర్గం అంటూ ఏదీ లేదు అని చెప్పినా దరిద్రులకు ఇవ్వడం ఉత్తమ ధర్మం.

**223. కోరకయె యొసంగు గుణముండు నాతని మంచి పుట్టు వంచు నెంచవచ్చు.**
తన కష్టాన్ని ఎదుటివాడు చెప్పకముందే అతడి ముఖ లక్షణాలను గ్రహించి ఇచ్చే గుణం ఉన్నవాడు సద్వంశంలో జన్మించినవాడని గ్రహించవచ్చు.

**224. అడుగు వాని వదన మలర నిచ్చు వరకు అతని చూచు టనగ యాతన యగు**
అడగడమే కాక అడగబడడం కూడా దుఃఖాన్నిస్తుంది. దానం కోరిన వాడి ముఖం కోరిక తీరి వికసించే వరకు దానం ఇచ్చిన వాడు కూడా యాతన




అనుభవిస్తాడు.

**225. తపము చే నాకలి నడప తగు బలమగు పరుల క్షుత్తు తీర్చు నతని బల మధికము**
తపం చేసే వారి బలం ఆకలిని ఓర్చుకోవడం లోనూ కన్పిస్తుంది. కాని ఇతరుల ఆకలిని తీర్చడం అంతకంటె గొప్పది.

**226. ఆకలి గొను వారి కాహార మిడుటయే ముందు కాల మందు పొందు ధనము**
దరిద్రులను పతనం చేసే ఆకలిని పోగొట్టడమే సంపన్నుడైన వాడు చివరి రోజుల్లో తనకై కూడ బెట్టిన సంపద అవుతుంది.

**227. అన్నము పలువురికి పంచి ఆరగింప చెంత నాకలి రోగము చేర దెపుడు**
తాను తినే ఆహారాన్ని పదుగురికి పంచి తినే అలవాటున్న వ్యక్తికి ఏనాడూ ఆకలి అనే రోగం దగ్గరికి రాదు.

**228. కూడ బెట్టి ధనము కోల్పోవు లోభికి ఈవి వలని తృప్తి ఎసగు టేది?**
తాను కూడ బెట్టిన సంపదను ఇతరులకు ఇవ్వక, దాని ఫలితాన్ని కోల్పోయే కఠినాత్ముడికి దానం వల్ల కలిగే సంతోషం కలగదు.


**229. భిక్షమడుగు కంటె పెను నీచకార్యంబు ధనము కూడ బెట్టి తానె తినుట**
తన వద్ద ఉన్న సంపదను మరింత పెంచడానికి ఎవ్వరికీ పంచక తాను మాత్రమే అనుభవించడం భిక్షమెత్తి జీవించడం కంటె అతి నికృష్టమైన కార్యం.

**230. చావు కంటె దుఃఖము లేదు చావె సుఖము లేని వాని కిడని కడు లేమి కంటె**
మరణం కంటె దుఃఖం కలిగించేది మరొకటి లేదు. అడిగిన వారికి ఇవ్వలేని దారిద్ర్యం కంటె మరణమే సుఖాన్ని ఇస్తుంది.

# వాస్తు గృహారంభ మాసములు - వాటి ఫలితములు



**గంటా సాయిబాబా,** వాస్తు పరిశోధకులు, సిద్ధాంతి.
సెల్ : 9848340130



**మా**ఘమాసము, వైశాఖమాసము, శ్రావణ మాసము, కార్తీక మాసములు గృహారంభమునకు శుభములు కలుగచేయును.

చైత్రమాసములో గృహారంభము చేసిన ధన నష్టము. భయము కలుగును.

మార్గశిర మాసమున కూడా శతృత్వము పెరుగును.

ఆశ్వయుజ మాసమున కూడా శతృత్వము భయము కలుగును.

చైత్రమాసము, మార్గశిర మాసము, ఆశ్వయుజమాసము జేష్టమాసముల యందు ఇల్లు, వ్యాపార స్థానములు కట్టదలచిన వాస్తు పండితుల వద్ద పేరు, వర్గును చూపించి గృహారంభములు చేయవచ్చును.

ఇవి నామ, జన్మ నక్షత్రము వారికి కొందరికి మాత్రమే వర్తించును. కొందిరికి చెడు కలుగ చేయును.

**శూన్యమాసములు :** పుష్యమాసము, ఆషాడమాసం, భాద్రపదమాసములు యందు గృహప్రవేశము గృహారంభములు ఎట్టి పరిస్థితులలోనూ చేయరాదు. గురు, శుక్ర మూఢముల యందు గృహారంభములు గృహప్రవేశములు, స్లాబులు, ధర్వాజాలు ఎత్తుట చేయరాదు.

గురు మూఢములందు గృహారంభము ప్రవేశములు చేసిన ఆ ఇంటి వారికి పెద్దరికం నశించును.

శుక్రమూఢములందు గృహారంభము, ప్రవేశములు చేసిన ధనధాన్యములు నశించును.

**ముఖ్యగమనిక :** సూర్యుడు కర్కాటములో సంచరించునప్పుడు వచ్చిన శ్రావణ మాసమునందు గృహారంభ గృహ ప్రవేశములు చేయరాదు. సూర్యుడు సింహరాశిలో సంచరించునప్పుడు వచ్చు శ్రావణ మాసములోగృహారంభ, గృహ ప్రవేశములు చేయవచ్చును.

1. గృహయజమాని భార్య గర్భిణితో నుండగా 5వ మాసము దాటిన తరువాత గృహారంభ గృహ ప్రవేశములు చేయరాదు. అలా చేసినచో భార్య,పుత్రులు నశించుదురు.
2. వివాహము అయిన సంవత్సరములో గృహారంభం చేయరాదు. అలా చేసినచో వంశము నాశనము అగును.
3. మధ్యాహ్నము 12 గం॥ల నుండి రాత్రి 12 గం॥ల లోపు శంఖుస్థాపనలు చేయరాదు.
4. సూర్యోదయము, సూర్య అస్తమయము లోపు నూతన గృహప్రవేశము చేయరాదు. అలా చేసిన యెడల ఉద్రేకములు, శత్రువులు పెరుగును. ధననష్టములు జరుగును.
5. గృహనిర్మాణము చేయుస్థలములు దక్షిణము, పడమర పల్లముగను, తూర్పు, ఉత్తర ఈశాన్యములు ఎత్తుగా ఉన్నను అటువంటి స్థలములందు గృహ నిర్మాణము చేసిన ధనము, వంశవృద్ధికి నష్టములు జరుగును. కావున గృహనిర్మాణము చేయు స్థలమును మొదట సరిచేసి గృహ నిర్మాణము చేయవలయును.
6. పుట్టెలు, ఎముకలు గల భూములందును. నైఋతి వీధిశూల, ఆగ్నేయ వీధిశూల, దక్షిణ పడమర వీధి శూలలు గృహనిర్మాణంనకు పనికిరావు. అవి తప్పించి నిర్మించవలయును.
7. గృహ నిర్మాణమునకు దీర్ఘచతురస్త్రము, చతురస్త్రము కల్గిన స్థలములు శుభఫలితమును ఇచ్చును. అలా లేని పక్షమున కోణములు సరిచేసి గృహనిర్మాణములు చేయవలయును.
8. గృహము యొక్క వాడుకనీరు, వర్షపునీరు, తూర్పు, ఉత్తర ఈశాన్య దిశలయందు పోవునట్లు చేయవలయును. నైఋతి దిశయందు ఎట్టి పరిస్థితులలోనూ నీటివాటములు పెట్టరాదు. అలా చేసినయెడల గృహ యజమానులకు అనారోగ్యములు, దీర్ఘకాలిక వ్యాధులు కలుగును.

❄ ❄ ❄ ❄ ❄ ❄ ❄